GOLKONDA PATRIKA
Hyderabad - Dn.

సంపుటి 9 ... సంచిక 242
పేజీలు 4 ... వెల 0-1-0
హైద్రాబాద్ ... గురువారం
11 — 10 — 1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 Reg H 4

# గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

వచ్చింది. దసరాకొరకు.
వీమిటి
కొత్తరకము బిళ్ళినరకు
దయచేసి దర్శించండి.
ఆర్. ఆర్. గోపాల్ క్లాత్ మర్చంట్.
పత్తర్ ఘట్టి ఫోన్: నెం. 4854.
S. S.

# నిర్నిబద్ధంగా సమ్మెను ఉపసంహరించుకోవాలని బూర్గుల విజ్ఞప్తి

## ఆంధ్రప్రదేశ్ నాయకత్వ ఎన్నికలో హైకమాండ్ జోక్యం

### ఉండబోదని ఢిల్లీనుండి తిరిగివచ్చిన శ్రీ గోపాలరెడ్డిగారి వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 10

ఆంధ్ర ప్రదేశ్ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుగడం ఎప్పుడైనా ఆమోదనీయమే ఇట్టి అవకాశాలు లేవని త్రోసివేయడానికి వీలులేదు అని ఆంధ్ర ముఖ్యమంత్రి బి. గోపాలరెడ్డి నేడు ప్రకటించారు.

ఈ నాయకత్వ ఎన్నికలో కేంద్రం జోక్యం కలిగించుకొనబోదని ప్రజాస్వామిక పద్ధతే అనుసరింపబడగలదని పత్రికా ప్రతినిధులకు తెలిపారువీరు.

ఢిల్లీనుండి శ్రీ గోపాలరెడ్డిగారు ఇక్కడికివచ్చినమీదట పత్రికాప్రతినిధులు లేక్ ఫ్యూ గెస్టుహౌస్‌లో వీరిని కలుసుకొన్నారు. ఢిల్లీలో వీరు కాంగ్రెసు అధ్యక్షులు ధేబర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజరు నాయర్ కేంద్ర కేబినెట్ మంత్రి పండిత్ పంత్‌ను కలసి ఆంధ్ర వ్యవహారాల్ల చర్చించారు-

చుట్టుపట్టు ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల ఢిల్లీలో జరిపిన సంప్రదింపులనుబట్టి కాంగ్రెస్ హైకమాండ్ ఇక్కడి నాయకుని ఎన్నికవిషయమై జోక్యం కలిగించుకొనబోదని తెలిపారు. వీరు హైద్రాబాద్‌కు రాగానే గౌతులచ్చన్న, కె. చంద్రమౌళిగారల కలుసుకొన్నారు. ఢిల్లీలో జరిపిన చర్చల సరళినిగూర్చి వీరితో చర్చించి ఉండవచ్చునని భావింపబడుతున్నది. ఆ వివరాలు ఏమిటో బయటికి పొక్కలేదు.

గోపాలరెడ్డిగారు పత్రికలవారు వేసిన వివిధ ప్రశ్నలకుత్తరంగా సమాధానమివ్వలేదు. సుహృద్భావ వాతావరణంలో విద్వేషాలు లేకుండా నాయకుని ఎన్నిక జరుగాలని కాంగ్రెస్ హైకమాండ్ వాంఛిస్తున్నదన్న ఒక్క విషయం మాత్రం స్పష్టంచేశారు. ఆంధ్ర నాయకత్వ ఎన్నిక ఏకగ్రీవంగా పోటీలు స్పర్థలు లేకుండా జరుగుటకై మీరు పంజేవ రెడ్డిగారితో కలసి అట్టి అవకాశాల అన్వేషింపగలరా? అని వేయబడిన ప్రశ్నకు సమాధానమివ్వడానికి అంగీకరింపలేదు. ఎవరు మాత్రం తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశాల ఎందుకు ఇస్తారు అని అన్నారు. గోపాలరెడ్డిగారు తమను లేక సంజీవరెడ్డిని ఎంతకుంది బలపరుస్తున్నారో చెప్పలేమని స్పష్టంచేశారు. ఇక్కడ రాజకీయ వర్గాలు తుదినిముషంలో పోటీకి తావులేకుండా ఏదో సమన్వయం జరుగగలదని భావిస్తున్నాయి. పోటీల్లో కాంగ్రెస్ సంస్థ మరియు శాసన సభపై ప్రభావం పడగలదనే భావన ఇది అవాంఛనీయము కాంగ్రెస్ హైకమాండ్ రెండు వర్గాలు పోటీ పడకుండా సామరస్యానికి రావాలని వాంఛిస్తున్నదని ఇందుకై రామకృష్ణారావుగారు తమ సుహృద్భావాన్ని వినియోగించ గలరని భావించడం జరుగుతున్నది.

## ఢిల్లీలో మళ్లీ భూకంపం

న్యూఢిల్లీ, అక్టోబర్ 10: గత మూడురోజులలో రెండవసారి నేటి రాత్రి ఢిల్లీలో భూకంపం సంభవించినది. ప్రజలు భయకంపితులై యిండ్లనుండి వర్షంకురుస్తున్నా రక్షణకై బయటకు వచ్చారు. గత ఐదు రోజులుగా రాజధాని నగరంలో తీవ్రమయిన వర్తాలు వస్తున్నవి. అంబాలా, పంజీమూర్ మున్నగు పంజాబ్‌లోని పరిసరాల్లో ప్రాంతాలలోకూడ భూమి కంపించినది. రాత్రి 9 గంటలసమయంలో కొద్ది సెకండ్లపాటు భూమి కంపించినది.

## గుర్‌మిట్‌కల్ ముధోల్ సర్కిళ్లు

### ఆంధ్రప్రదేశ్‌లో చేర్చబడాలని ప్రజల మెమోరాండం

హైద్రాబాద్, అక్టో 10

గుల్బర్గా జిల్లాలోని యాద్గీర్ సొరమ్ తాలూకాలకు చెందిన గుర్‌మిట్‌కల్ ముధోల్ రెవెన్యూ సర్కిళ్లలో ప్రజలు హైద్రాబాదు శాసనసభ స్పీకర్‌కు అందచేసుకొన్న ఒక మెమోరాండంలో ఈ రెండు సర్కిళ్ళు పూర్తిగా తెలుగు ప్రాంతాలని ఆంధ్రప్రదేశ్‌లోని కోడంగల్, తాండూరు తాలూకాలలో కలిసి ఉన్నవని అందువల్ల వీటిని ఆంధ్రప్రదేశ్‌లో చేర్చాలని కోరారు- వీటిని మైసూర్‌లో చేర్చిన ఎడల ప్రజలకు చాలా శోకర్యం కలుగగలదని మెమోరాండంలో నివేదించుకొనబడినది- ఈ రెండు రెవెన్యూ సర్కిళ్ళను ఆంధ్రప్రదేశ్‌లో చేర్చుటకు రాష్ట్ర శాసనసభ స్పీకర్ కేంద్ర ప్రభుత్వానికి సిఫారసుచేయాలని కోరబడినది.

## ఢిల్లీ నుండి తిరిగివచ్చిన శ్రీ గోపాలరెడ్డిగారి వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 10

ఆంధ్ర ప్రదేశ్ నాయకుని ఎన్నిక ఏకగ్రీవంగా జరుగడం ఎప్పుడైనా ఆమోదనీయమే ఇట్టి అవకాశాలు లేవని త్రోసివేయడానికి వీలులేదు అని ఆంధ్ర ముఖ్యమంత్రి బి. గోపాలరెడ్డి నేడు ప్రకటించారు.

ఈ నాయకత్వ ఎన్నికలో కేంద్రం జోక్యం కలిగించుకొనబోదని ప్రజాస్వామిక పద్ధతే అనుసరింపబడగలదని పత్రికా ప్రతినిధులకు తెలిపారువీరు.

ఢిల్లీనుండి శ్రీ గోపాలరెడ్డిగారు ఇక్కడికివచ్చినమీదట పత్రికాప్రతినిధులు లేక్ ఫ్యూ గెస్టుహౌస్‌లో వీరిని కలుసుకొన్నారు. ఢిల్లీలో వీరు కాంగ్రెసు అధ్యక్షులు ధేబర్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కుంజరు నాయర్ కేంద్ర కేబినెట్ మంత్రి పండిత్ పంత్‌ను కలసి ఆంధ్ర వ్యవహారాల్ల చర్చించారు-

చుట్టుపట్టు ప్రతినిధులతో మాట్లాడుతూ ఆంధ్ర ముఖ్యమంత్రి శ్రీ బూర్గుల ఢిల్లీలో జరిపిన సంప్రదింపులనుబట్టి కాంగ్రెస్ హైకమాండ్ ఇక్కడి నాయకుని ఎన్నికవిషయమై జోక్యం కలిగించుకొనబోదని తెలిపారు. వీరు హైద్రాబాద్‌కు రాగానే గౌతులచ్చన్న, కె. చంద్రమౌళిగారల కలుసుకొన్నారు. ఢిల్లీలో నడచిన చర్చల సరళినిగూర్చి వీరితో చర్చించి ఉండవచ్చునని భావింపబడుతున్నది. ఆ వివరాలు ఏమిటో బయటికి పొక్కలేదు.

గోపాలరెడ్డిగారు పత్రికలవారు వేసిన వివిధ ప్రశ్నలకుత్తరంగా సమాధానమివ్వలేదు. సుహృద్భావ వాతావరణంలో విద్వేషాలు లేకుండా నాయకుని ఎన్నిక జరుగాలని కాంగ్రెస్ హైకమాండ్ వాంఛిస్తున్నదన్న ఒక్క విషయం మాత్రం స్పష్టంచేశారు. ఆంధ్ర నాయకత్వ ఎన్నిక ఏకగ్రీవంగా పోటీలు స్పర్థలు లేకుండా జరుగుటకై మీరు పంజేవ రెడ్డిగారితో కలసి అట్టి అవకాశాల అన్వేషింపగలరా? అని వేయబడిన ప్రశ్నకు సమాధానమివ్వడానికి అంగీకరింపలేదు. ఎవరు మాత్రం తీవ్ర పరిణామాలకు దారితీసే అవకాశాల ఎందుకు ఇస్తారు అని అన్నారు. గోపాలరెడ్డిగారు తమను లేక సంజీవరెడ్డిని ఎంతకుంది బలపరుస్తున్నారో చెప్పలేమని స్పష్టంచేశారు. ఇక్కడ రాజకీయ వర్గాలు తుదినిముషంలో పోటీకి తావులేకుండా ఏదో సమన్వయం జరుగగలదని భావిస్తున్నాయి. పోటీల్లో కాంగ్రెస్ సంస్థ మరియు శాసన సభపై ప్రభావం పడగలదనే భావన ఇది అవాంఛనీయము కాంగ్రెస్ హైకమాండ్ రెండు వర్గాలు పోటీ పడకుండా సామరస్యానికి రావాలని వాంఛిస్తున్నదని ఇందుకై రామకృష్ణారావుగారు తమ సుహృద్భావాన్ని వినియోగించ గలరని భావించడం జరుగుతున్నది.

## దానివల్ల ఎట్టిప్రయోజనమూ ఉండదని అసెంబ్లీలో వివరణ

### రాష్ట్ర విభజనకు ముందు సమ్మెకు సమయం కాదని ముఖ్యమంత్రి మండలింపు

హైద్రాబాద్, అక్టోబర్ 10

మజ్దూర్ సంఘం ప్రారంభించిన కార్మిక సమ్మె ఆర్థిక కారణాల వలన గాక రాష్ట్ర విభజనకు ముందు ప్రభుత్వాన్ని యిబ్బందిలో పెట్టడానికే ఉద్దేశించ బడిందని ముఖ్య మంత్రి శ్రీ బూర్గుల రామకృష్ణారావు నేడు పేర్కొన్నారు. సమ్మెను కొనసాగించడం వలన ఎట్టి ప్రయోజనమూ కలుగదు గనుక నిర్నిబద్ధంగా వెంటనే సమ్మెను ఉపసంహరించుకోవలసిందిగా ఆయన కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

సమ్మె నిర్వాహకులకు నిజంగా కార్మిక సంక్షేమంపట్ల శ్రద్ధ లేదనీ, 19 రోజులలో రాష్ట్ర విభజన జరుగుతుండగా సమ్మెకు యిది సమయం కాదనీ ముఖ్యమంత్రి అన్నారు.

సమ్మె పరిస్థితిపై కార్మిక శాఖ ఉపమంత్రి చేసిన ప్రకటనపై సభలో జరిగినదర్శకు సమాధానమిస్తున్న ముఖ్యమంత్రి ప్రభుత్వం చెప్పిందులకు లొంగదనీ, కార్మికులు తమ బలాన్ని తేల్చుకోగోరితే అలా చేయవచ్చునని అన్నారు.

దీనినిబట్టి కార్మికులపట్ల ప్రభుత్వానికి సానుభూతి లేదని అర్థంచేసుకొనరాదు. సానుభూతి ఉన్నందువలన ఒకో కార్మికునికి రు. 3-8ను హెచ్చించడానికి ప్రభుత్వం నిర్ణయించినది. వేతనాల స్థాయిని పునఃపరిశీలించడానికి ప్రభుత్వం ముగ్గురు మిటీని నియమించి కూడ.

బర్చ లో ముద్దంహుసెయిన్ (పి. డి. ఎఫ్) హట్టి కార్మికులసమ్మెను, శ్రీ జి. రాజారాం (సోషలిస్టు) మజ్దూర్ సంఘం సమ్మెను సమర్థిస్తూ ప్రసంగించారు.

## ఆహార పరిస్థితి సంతృప్తికరంగా లేదని డా॥ చెన్నారెడ్డి

### అయితే ధరలు తగ్గుముఖం పట్టవచ్చునని మంత్రి ఆశాభావం

హైద్రాబాద్, అక్టో 10

హైదరాబాదు రాష్ట్రంలోని మరాట్వాడా, కర్నాటక ప్రాంతాలలో ఆహారపరిస్థితి అసంతృప్తికరంగా ఉన్నదని ఆహారమైన జొన్నలవిషయమై- ఎం. చెన్నారెడ్డి నేడు ఆహార, వ్యవసాయమంత్రి డా॥ శాసనసభలో ప్రకటించారు.

రాష్ట్రంలోని ఆహార పరిస్థితిపై ప్రకటనచేస్తున్న డా॥ చెన్నారెడ్డి 1956-57నాటి పంటపరిస్థితి 1954-55 సంవత్సరంనాటిపరిస్థితి లేక గతసంవత్సరం పరిస్థితివలె సంతృప్తికరంగా ఉండవన్నారు. ఖరీఫ్ పంటకూడ సంతృప్తికరంగా లేదన్నారు.

ప్రస్తుతం అధికధరలలో నున్న ఆహారధాన్యాల ధరలు త్వరలో తగ్గుముఖం పట్టవచ్చునని ఆశాభావాన్ని మంత్రి ప్రకటించారు. పంటలకోత, ప్రభుత్వం కొన్న సరుకులు కారణంగా ఈధరలు తగ్గగలవన్నారు.

జొన్నలను నిల్వచేసి వాటిని తక్కువధరలకు ప్రజలకు జారీ చేయడానికి ప్రభుత్వం రు. 7,00,000 లను మంజూరుచేసిందని ఆయన న్నారు.

రాష్ట్రంలోని ఆహార ధాన్యాల వినియోగంలో 25 శాతం బియ్యం, 65 శాతం జొన్నలు, 15 శాతం యితర ధాన్యాలు, 5 శాతం గోధుమ ఉపయోగపడుతున్నవని అంచనావేయబడింది. జొన్నపంట అసంతృప్తికరంగా ఉండగలదని భావింపబడుతున్నది. అది ధరలస్థాయిపై ప్రభావాన్నిచేస్తుంది. మరాట్వాడా, కర్నాటక ప్రాంతాలలో ఆహారధాన్యాలకొరత ఉన్నది. తెలంగాణలో బియ్యంఉత్పత్తి గత రెండేండ్లలో సమానంగానే ఉన్నది. లేకపోతే భారతప్రభుత్వంవద్ద బియ్యం, గోధుమ నిల్వలు చాల ఎక్కువగా నున్నవి. ఇవి గత 16 చొప్పున బియ్యం, రు. 14 చొప్పున గోధుమలు సరఫరాచేయబడగలవు- అందువలన తెలంగాణలో బియ్యం, గోధుమలధరల పెరుగుదలను అయ ప్రదంగా అరికట్టవచ్చును. మరాట్వాడా, కర్నాటకప్రాంతాలలో కూడ ప్రజలు జొన్నలకు బదులు బియ్యం, గోధుమలువాడితే ధరల పెరుగుదల నిరోధింపబడగలదు. ఈ ఆశయంతో ఆప్రాంతాలకు కూడ బియ్యం, గోధుమల్ని పంపింపనంకల్పించబడింది.

జొన్నలపరిస్థితి సంతృప్తికరంగా లేదని మంత్రి అన్నారు. స్థానికంగానూ, యితర రాష్ట్రాలనుండి దిగుమతులద్వారానూ నిల్వల్ని పెంపొందించేయవలసిఉంది. 30 నుండి 50 వేలటన్నుల జొన్నల్ని నిల్వచేయాలని తాము భారత ప్రభుత్వానికి సూచించామని ఆయనన్నారు.

కొరత ప్రాంతాలలో ఆహారపరిస్థితి మెరుగుపర్చడానికి ప్రభుత్వం యింతవరకు గైకొన్న చర్యల్ని మంత్రి వివరించారు.

1 నుండి హెచ్చింపాలని ప్రభుత్వం నిర్ణయించినది. ఈ నిర్ణయంతో సంతృప్తి కడక గత సెప్టెంబర్ చివరి వారంలో వివిధ కార్మిక సంఘాలు సమ్మె నోటీసు యిచ్చినవి. బేసిక్ వేతనం డి.ఎ. పెంచబడాలని కార్మికులు అభ్యర్థించారు. అన్నివేతనాలలోనూ రాజీ కార్యక్రమాలు కొనసాగినవి. బేసిక్ వేతనం, డి. ఎ. ల హెచ్చింపు సమన్యయే అసంతృప్తికి ప్రధాన కారణమని గ్రహించి వేతనాలబోర్డులసిఫారసులు ఏకగ్రీవంగా లేనందున ఈ సమస్యల్ని మరోసారి పరిశీలించడానికి స్వతంత్ర కమిటీని నియమించడానికి ప్రభుత్వంనిర్ణయించినది. నోటీసు యిచ్చిన 21 కార్మిక సంఘాలలో మజ్దూర్ సంఘానికి అనుబంధింపబడిన ఆరు సంఘాలు తతఅక్టోబర్ 6వ తేదీనుండి సమ్మెచేస్తున్నవి.

బోనస్, గ్రాట్యుయిటీ, కార్మిక సంఘాల గుర్తింపు ప్రశ్నలు కూడ తలెత్తినవని ఉపమంత్రి అన్నారు. ప్రైవేటు రంగంలో బోనసు యివ్వాలనే అభ్యర్థనకు తగు శ్రద్ధ చూపబడుతూ వచ్చింది. పబ్లిక్ రంగంలో మాత్రం అట్టి సంస్థల ఆదాయం సాధారణ రెవిన్యూలో చేరి శ్రామిక జనంలో సమాన ప్రజలప్రయోజనాలకు వినియోగింపబడేది. అనేక సంస్థలు ప్రొవిడెంట్ ఫండ్‌ను, గ్రాట్యుయిటీని ప్రవేశపెట్టినవి. రిక్రియేషన్ మెంటు సౌకర్యం కూడ యివ్వబడేది యూనియన్‌లను గుర్తించే విషయమై ప్రభుత్వం జోక్యం లేని విధానాన్ని అవలంబిస్తున్నది.

హట్టి బంగారు గనులలోని సమ్మె విషయం ప్రస్తావించి ఆగనులు కేంద్రానికి చెందినవి గనుక రాష్ట్ర ప్రభుత్వం ఆ విషయంలో జోక్యం కలిగించుకొనలేదని అయ న న్నారు. అయినా కేంద్ర ప్రభుత్వ కన్సీలియేషన్ ఆఫీసర్ ఆ విషయాన్ని పరిశీలిస్తున్నాడు. కార్మిక సంఘాలు కూడ కంపెనీ డైరెక్టర్ల బోర్డు అధ్యక్షుడైన కార్మిక మంత్రి డా॥ మేల్కోటేను కలసి ఈ సమస్యను చర్చిస్తున్నారు. హట్టి కార్మికుల సమ్మె సెప్టెంబర్ 17 నుండి సాగుతుండటం పాఠకులకు విదితమే.

## ఉద్యోగుల పంపిణీవిధానం

### ముఖ్యమంత్రి వివరణ

హైద్రాబాద్, అక్టోబర్ 10

ముఖ్యమంత్రి శ్రీబూర్గుల రామకృష్ణారావు నేడు రాష్ట్ర శాసనసభలో ఉద్యోగుల పంపిణీవిషయమై ప్రభుత్వ విధానాన్ని వివరిస్తూ ఒక ప్రకటనచేస్తూ బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు కేటాయించబడిన హైద్రాబాద్ ఉద్యోగులకు వసతి కల్పించడానికి ఆయా ప్రభుత్వాలు తగు చర్యలు గైకొంటున్నవన్నారు.

ప్రభుత్వం బొంబాయి, మైసూరు రాష్ట్రాలకువెళ్ళే ఉద్యోగులకు రెండునెలల అడ్వాన్సు వేతనం, ప్రయాణ భత్యాన్ని మంజూరుచేసిందని ఆయనన్నారు. ఈ అడ్వాన్సు 12నెలలలో రాబట్టబడుతుంది. అక్టోబర్ నెల వేతనం కొద్దిరోజులలో యివ్వబడుతుంది.

ఉద్యోగులకు తమ ఖర్చులకు కలిగిన యిబ్బందుల్ని తగిన విధాల చర్యలు తీసుకొని ముఖ్యమంత్రి అన్నారు. నాళా ప్రాంతీయవికాసపై ఆంధ్రప్రదేశ్, బొంబాయి, మైసూరు రాష్ట్రాలకు 60: 25: 15 నిష్పత్తిలో ఉద్యోగులు పంపిణీ చేయబడినారు. 2,638 గురు గజిటెడ్ ఉద్యోగులలో ఆంధ్రప్రదేశ్‌కు 1,707 గురు, బొంబాయికి 565 గురు, మైసూరుకు 338 గురు, నాన్-గజిటెడ్ ఉద్యోగులు 29,070 మందిలో ఆంధ్రప్రదేశ్‌కు 18,842 గురు బొంబాయికి 6,164 మైసూరుకు 4,064 గురు కేటాయించబడినారు.

ఉర్దూమాట్లాడే గజిటెడ్ మరియు నాన్‌గజిటెడు ఉద్యోగులలో 68 శాతం ఆంధ్ర ప్రదేశ్‌లో నిలుపబడినారు.

ఆంధ్రప్రదేశ్‌లో తమను ఉంచాలని ఉద్యోగులనుండి వచ్చిన అభ్యర్థనలన్నీ సూచిస్తున్నవి. అందరినీ ఆంధ్రప్రదేశ్‌లో ఉంచడం సాధ్యం కాదు. ఈ విషయమై నియమింపబడిన ప్రత్యేకోద్యోగిముందు 2,000 విజ్ఞప్తులున్నవి.

## ఆంధ్రప్రదేశ్ నాయకత్వపోటీ

### హరిజన శాసనసభ్యులకు తెలంగాణా మాలసంఘం కార్యదర్శి విజ్ఞప్తి

హైద్రాబాద్, అక్టోబర్ 10

తెలంగాణా మాలసంఘం ప్రధాన కార్యదర్శి జి. కాలక్‌దాస్ ఒక పత్రికా ప్రకటనలో హరిజన శాసనసభ్యులు తమ నపోర్టును ఆంధ్ర ప్రదేశ్ నాయకత్వపోటీలో ఏకగ్రీవ గ్రూపునకు లేక వ్యక్తికి ఇవ్వరాదని హరిజనుల న్యాయమైన క్లెయిముల అంగీకరించే వారినే సమర్థించాలని తెలుపుకున్నారు.

దీర్ఘకాలంనుండి నిర్లక్ష్యంచేయబడిన హరిజనులకు న్యాయం కలిగింపవలసిన ఆవశ్యకత ఇప్పుడు చాలా కలదు. ముఖ్యమంత్రిత్వం ఈగ్రూపుకు లభించాలా లేక ఆగ్రూపునకా అన్నది ఆంధ్రప్రధానమైనవిషయం హరిజనశాసనసభ్యులు ఈవిషయాన్ని గమనించాలి-

## ప్రభుత్వ వాడకం లోగల ఉర్దూపదాలు

### ముఖ్యమంత్రి శాఖ కేటాయింపులను

హైద్రాబాద్, అక్టో 10

హైద్రాబాద్ ప్రభుత్వ రెవెన్యూ అధికారి అటవిక న్యాయ కదితర శాఖలందు వాడకంలోగల ఉర్దూ పదములకు అనువైన ఇంగ్లీషు తెలుగు పదముల చేర్చి ఒక నిఘంటువును నూతన ఆంధ్ర ప్రదేశ్ ఉద్యోగుల సౌకర్యార్థమై చేయబడుతున్నది. నవంబర్ ఒకటినుండి ఏర్పడే నూతన రాష్ట్రపు రాజధాని నగరానికి వచ్చే ఆంధ్రఉద్యోగులకు ఉర్దూ పదములు అర్థం అయ్యేందుకు ప్రభుత్వవ్యవహారాలు సాఫీగానడచుటకుతగు పద్ధతిఅవలంబింపబడుతున్నది ఇప్పటివరకు రెండువేల పదములు సేకరింపబడినవి.

## భద్రతా మండలి రహస్యసమావేశం

### ఈజిప్టు అభిప్రాయాల గ్రహించడానికి ప్రయత్నం

న్యూయార్క్, అక్టోబర్ 10

భద్రతా మండలియొక్క రహస్య సమావేశం నిన్నరాత్రి ముగిసినది. తిరిగి మండలి గురువారంనాడు సమావేశం కాగలదు. తాత్కాలికంలో ఉభయపక్షాలమధ్య ప్రయివేటు సంప్రదింపులు జరుగగలవు.

కొంచి విదేశాంగమంత్రి క్రిస్టియన్ పీనో అధ్యక్షతన ప్రారంభమైన ఈసమావేశంలో ప్రతిప్రతినిధి వర్గంలో బాల్గురుండి అయిదుగురు సభ్యులుకలరు. పలుదేశాలు దేశాంగ మంత్రులు సూయజ్ సమస్యపై ఈజిప్టు విధానాన్నిగూర్చి ఈ జిప్టు విదేశాంగమంత్రిని ప్రశ్నలు అడిగారని ఈప్రశ్నలు కొలువ విదేశాంగ వ్యవహారాలకు ఈజిప్టు ఎట్టి సౌకర్యాల కల్పించగలదో తెలుసుకొనదలచి వేయబడినవని తెలుస్తున్నది.

ఈసమావేశం తర్వాత ఎట్టిప్రకటనచేయబడలేదు. దీనిలో కొంచి బ్రిటిష్ విదేశాంగ మంత్రులు బెల్జియం విదేశాంగమంత్రి మాట్లాడినారని, రష్యాతరియు అమెరికా విదేశాంగమంత్రులు మాట్లాడలేదని చెప్పబడుతున్నది. గురువారము మధ్యాహ్నం తిరిగి సమావేశమగుటకు ఈలోగా విదేశాంగ మంత్రులు పరస్పరం సంప్రదించుకొనవచ్చునని నిర్ణయించబడినది.

## మాలీలకుశిక్షణ

న్యూఢిల్లీ, అక్టోబర్ 10

ద్వితీయ పంచవర్ష ప్రణాళికలో ప్రతివేటా 1500 నుండి 2000 వరకు మాలీలకు శిక్షణనివ్వడంజరుగగలదు ఈ స్కీమును అమలు జరిపే రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం 50 శాతం నిస్తుంది యివ్వగలదు.

## పనిలో ప్రవేశించాలని చాలమందికోరుతున్నారు

### అయితే సమ్మె నిర్వాహకులు అలా చేయనీయడంలేదని రాజలింగం వివరణ

హైద్రాబాద్, అక్టో 10

సమ్మెదారులలో చాలమంది తిరిగి పనిలో ప్రవేశించగోరుతున్నారనీ, అయితే సమ్మె నిర్వాహకులు అలా చేయనివ్వడం లేదని ప్రభుత్వానికి తెలిసినట్లు కార్మిక శాఖ ఉపమంత్రి శ్రీ ఎం. ఎస్. రాజలింగం నేడు శాసన సభలో కార్మిక పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ వెల్లడించారు.

ప్రస్తుత కార్మిక సమ్మెపై చర్చించడానికిగత సోమవారంనాడు ప్రతిపక్షాలు నోటీసు తీర్మానాన్ని ప్రతిపాదించ గోరినప్పుడు ఈ విషయమై ప్రకటన చేయడానికి ప్రభుత్వం యిచ్చిన హామీ ఫలితంగా శ్రీ రాజలింగం అభయ నగరాలలో మజ్దూర్ సంఘం ప్రారంభించిన కార్మిక సమ్మెను, కమ్యూనిస్టుల ఎ. హెచ్. టి- యు. సి. సే నిర్వహించబడుతున్న హట్టి బంగారు గనుల కార్మికుల సమ్మెలపై వివరణాత్మక మైన ప్రకటన చేశారు.

కవర్ నాగ్ లోని ముఖ్యమైన యంత్రాలనూ, ఎలక్ట్రిసిటీ శాఖలోని లైన్లను చెడగొట్టడానికి సమ్మెదారులు పూనుకొన్నట్లు ప్రభుత్వానికి సమాచారం చేరినదనికూడ ఉపమంత్రి అన్నారు పనిలో ప్రవేశించగోరిన కార్మికులపై దౌర్జన్యం జరుపబడిన కేసులు కూడ ఉన్నవి. అట్టి అసాంఘిక చర్యలకు బాధ్యులయిన సమ్మెదారులకు వ్యతిరేకంగా అనేక కేసులు రిజిష్టరు చేయబడినవి. అయినప్పటికీ పనిలో ప్రవేశించే కార్మికుల సంఖ్య పెరుగుతున్నది. పరిస్థితి బాగుపడింది. ఎలక్ట్రిసిటీ, వాటర్ వర్క్సు, సానిటేషన్ మున్నగు అవసర సర్వీసులు పనిచేస్తూనే ఉండేటట్లు ప్రభుత్వం తగు చర్యల్ని గైకొన్నది.

ఉపమంత్రి కార్మిక యిబ్బంది ప్రారంభమైన విధానాన్ని వివరిస్తూ పోలీసిక్కా మార్పిడిదృష్ట్యా ప్రభుత్వం 1953 లో వేతనాల బోర్డుల్ని నియమించవలసినన్నారు. ఆ బోర్డుల సిఫార్సుల ప్రాతిపదికపై రు. 26 బేసిక్ వేతనానికి మించని వేతనంగల పనివారలకు నెలకు రు. 1-12 వేతనం రు. 1-12 కరువుభత్యం 1956 ఏప్రిల్ నాటికల్ల శాఖవారు అంచనా వేశారు. అంటే 1952లో ఎన్నికలలో వోట్లు వేయడానికి అర్హులయిన వారికంటే 40 లక్షల మందికి పైగా ఎక్కువన్నమాట. మొట్ట మొదటి సారిగా ఓటువేసే వయఃపరిమితి వచ్చిన యువతీయువకులు 75 లక్షల మందికూడా వున్నారు. పోలింగు పేపర్లకుపోయి ఓటువేసి వాస్తవంగా ఎన్నికలలో పాల్గొనేవారి సంఖ్య అర్హులయిన ఓటర్ల సంఖ్యకంటే చాలా తక్కువగా వుంటుందని భావించబడుతున్నది. 1952లోప్రెసిడెంటు ఎన్నికలలో వేయబడిన మొత్తం ఓట్లు 6 కోట్ల 15 లక్షలు.

## ఒరిస్సా ముఖ్యమంత్రి చౌదరి రాజీనామా

భువనేశ్వర్, అక్టోబర్ 10

ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ నవకృష్ణచౌదరి నేటి ఉదయం గవర్నర్‌కు తన రాజీనామాను అందజేశారు. కొత్త మంత్రివర్గం ఏర్పడేవరకూ అధికారంలో ఉండవలసిందిగా గవర్నర్ కోరగా శ్రీ చౌదరి అంగీకరించారు.

నిన్న ఒరిస్సా శాసనసభా కాంగ్రెసు పార్టీ సమావేశంలో ప్రస్తుత బొంబాయి గవర్నర్ డా॥ హరేకృష్ణమెహతాబ్ నాయకుడుగా ఎన్నుకోబడినారు. పార్టీ నాయకత్వానికి శ్రీ నవకృష్ణ చౌదరి సమర్పించిన రాజీనామాను పార్టీ ఆమోదించినది.

నిర్మాణకృషిలోపూర్తి కాలాన్ని వినియోగించగోరి శ్రీ చౌదరి కొంతకాలంక్రితం రాజీనామా యిచ్చిఉండటం పాఠకులకు విదితమే.

## అమెరికా ఎన్నికలు

### అభ్యర్థులైనవారు 10 కోట్ల మందికి పైగా వున్నారట

వాషింగ్టన్, అక్టో 10

నవంబర్ 6వ తేదీన జరిగే ఎన్నికలలో పాల్గొనడానికి తగ్గ వయఃపరిమితి 10,27,43,000 మంది అమెరికా పౌరులు కలిగిఉంటారని అమెరికా ఎన్నికల శాఖవారు అంచనా వేశారు. అంటే 1952లో ఎన్నికలలో వోట్లు వేయడానికి అర్హులయిన వారికంటే 40 లక్షల మందికి పైగా ఎక్కువన్నమాట. మొట్ట మొదటి సారిగా ఓటువేసే వయఃపరిమితి వచ్చిన యువతీయువకులు 75 లక్షల మందికూడా వున్నారు. పోలింగు పేపర్లకుపోయి ఓటువేసి వాస్తవంగా ఎన్నికలలో పాల్గొనేవారి సంఖ్య అర్హులయిన ఓటర్ల సంఖ్యకంటే చాలా తక్కువగా వుంటుందని భావించబడుతున్నది. 1952లోప్రెసిడెంటు ఎన్నికలలో వేయబడిన మొత్తం ఓట్లు 6 కోట్ల 15 లక్షలు.

## అధికార భాషగా ఇంగ్లీషూ ఉండాలి

### రాజాజీ అభ్యర్థన

మద్రాసు, అక్టోబర్ 10

అధము 10, 15 సంవత్సరాలవరకైనా హిందీ ఒక్కటే గాక హిందీ, ఇంగ్లీషు భాషలు రెంటినీ భారతదేశ అధికార భాషగా ఉంచాలని శ్రీ సి. రాజగోపాలాచారి నేడుఅభ్యర్థించారు.

దేశంలోని హిందీ రాని ప్రజలకు న్యాయం కల్గించడానికిగాను ఈశాఖ్యాన్ని కల్గించాలనీ, ఇంగ్లీషుకు సమానస్థానాన్ని యివ్వకుండా హిందీనే అధికార భాషగా నిర్ణయించడం అక్రమం, క్రూరం అని రాజాజీ అన్నారు. హిందీవలెగా ఇంగ్లీషు గత 200 ఏండ్లుగా దేశంలోని విద్యావంతులందరికీ తెలిసినభాషగా ఉన్నదని ఆయనన్నారు.

దేశంలో ఒకటికంటే ఎక్కువ అధికారభాషలుండటంలో తప్పులేదని ఆయనన్నారు.

## కాళీ అయ్యే ఉద్యోగుల యిండ్లు

### యజమానులు యితరులకివ్వడం అక్రమమని ప్రభుత్వ హెచ్చరిక

హైద్రాబాద్, అక్టోబర్ 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు కేటాయించడానికి వీలుగా తాము ఉంటుంటే యిండ్లను కంటోన్మెంట్ బోర్డు స్వాధీనం చేయవలసిందిగా హైద్రాబాద్ ప్రభుత్వంతోంటాయి, మైసూరు రాష్ట్రాల ఉద్యోగుల్ని కోరింది.

ఆ యిండ్ల యజమానులు అవి కాళీ అయినతరువాత ప్రభుత్వోద్యోగులకు గాక యితరులకి యివ్వజూడటం అక్రమమని హెచ్చరిక చేయబడింది.

## న్యూయార్క్ పత్తి

న్యూయార్క్, అక్టోబర్ 10

| | |
|---|---|
| ప్రారంభం | 34.95 |
| ముగింపు | 34.00 |

# ఆయుర్వేద వర్గము

## ఋషికి సన్మానం

కర్నూలులో వైద్యుల సభ

కర్నూలు, అక్టో 10

కర్నూలు జిల్లా ఆయుర్వేద మండలి గతసోమవారం హయగ్రీవాచార్ శాస్త్రి ఆయుర్వేద వైద్య మండలి అధ్యక్షులు పండిత శతావధాని, ఆయుర్వేదాచార్య శ్రీ వేదాల తిరుమల వెంకట రామానుజస్వామిగారిని సన్మానించారు. శ్రీ సి. వెంకట రామారెడ్డి అధ్యక్షత వహించారు. వైద్య శ్రీకళాశేఖర చంద్ర శతావధి ప్రభృతులు రామానుజస్వామిగారి సేవా నిరతినగూర్చి ప్రస్తుతించారు.

శ్రీ రామానుజస్వామిగారు సన్మానానికి కృతజ్ఞత తెలుపుతూ ఆయుర్వేద వైద్యులు విశదమత్వంతో మెలగుతూ, మూలికల సంపదను గ్రహించి, శోధించి వైద్యులకు అందుబాటు చేయాలని కోరారు.

డా॥ వి. కృష్ణమాచార్యులుగారి అభివందనములతో సభముగిసెను. శ్రీ రామానుజస్వామి, వైద్య శ్రీప్రకాశ చంద్ర శతావధి ప్రభృతులు ఆంధ్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖా మాత్యులు శ్రీ కళా వెంకటరావుగారి కలుసుకొని, పండితులు, విమర్శకులు, విఖ్యాతులైన విద్వద్వైద్యులను ఆయుర్వేద బోర్డునందు సభ్యులుగా నియమింప వలసినదిగా కోరారు.

మంత్రిగారు తమ సమాధానంలో పండితవైద్యులనే బోర్డులో నియమింతుమని చెప్పారు.

శ్రీ శతావధి ప్రభృతులు ఆంధ్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖా కార్యదర్శి శ్రీ కె. యస్. అనంతరామన్ గారినికూడా కలుసుకొని ఆయుర్వేద విషయములపై విపరంగా చర్చించినారు.

మంత్రి డా॥ ఎ. వి. నాగేశ్వరరావుగారిని కలుసుకొని అనవారిష్టముల విషయమై చర్చించారు.

త్వరలో సద్యనిషేధ చట్టంనుండి అనవారిష్టములను తొలగిస్తూ ఉత్తర్వు వస్తుందని ఆయన చెప్పారు.

---

## రాజగోపాలాచార్య

బెల్లాంగ్, అక్టో 10

ప్రధానమంత్రులు అస్సాంపర్యటన యీనెల 17 నుండి 21 వరకు జరుగుతుంది.

ఆయన 17 వ తేదీన యిక్కడికి రాగానే ఉన్నతాధికారుల సమావేశములో పాల్గొంటారు. బెల్లాంగ్, గౌహతి, నౌగాంగ్, జోర్హాట్, డిబ్రుగఢ్‌లలో ఆయన బహిరంగసభలలో పాల్గొంటారు.

ఆయన పశ్చిమ బెంగాల్ పరదేశాలను కూడా విమానములో సందర్శిస్తారు.


కంటి పరీక్ష మరియు కంటి అద్దములు కొనుటకు ఈక్రింది అడ్రసు జ్ఞాపకముంచుకొనుడు

మేనేజర్ మోరం మరియు కార్టానా
డాక్టర్. యస్.ఎం.లుఖ్మాన్‌గారు
కంటి వైద్యులు మరియు కంటి అద్దముల నిపుణుడు
సుల్తాన్‌బజార్ హైదరాబాద్.దక్కన్.
ఫోన్ నెం. —— 5277.



(హెడ్ ఆఫీసు)
"జనతా ఆప్టిషన్"
ఇక్కడ డా॥ లుఖ్మాన్ గారు ప్రత్యేకించి పరీక్ష చేస్తారు.
న్యూవసంత్ విహార్ ఎదుట.
నిజాంషాహీరోడ్,
హైదరాబాద్-(ద)


దుర్ముఖి సం॥ ఆశ్వయుజము॥ శు. ప. 10-49 పూటా. రా. 3 40 వ ప. 11-45 మొ; 1-30 వరకు.

### భక్తి

భక్తిలో గుణాధిక్యమున్నది. ఏ కర్మతోనైన భక్తి కలిసినపుడే అది సులభం కాగలదు. అంటే అందులో శ్రమ వుండదని కాదు. ఆ శ్రమ కఠినమని పించదు. కాగా ఆనందదాయక మగును.

—వినోబా.


# గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 3280

1956 అక్టోబర్ 11 గురువారము


## మన దేశములోని భాషల స్థానము

ఇటీవల ఒకానొక విద్యార్థి సమావేశమున ప్రసంగించుచు శ్రీ సి. రాజగోపాలాచారిగారు మన దేశంలోని భాషల స్థానమునుగూర్చి ప్రస్తావించి కొన్ని ముఖ్యమైన సంగతులను ఉద్ఘాటించిరి. సాధారణముగా విద్యావంతులైనవారిలో యిటువంటి అభిప్రాయాలే కలవు. అయితే ఇతరులు వెల్లడించుటకు జంకునట్టి యీ అభిప్రాయాలను తమకు సహజమైన ధైర్య సాహసాలతో, స్వతంత్ర అభిప్రాయాలతో, సునిశితవిమర్శనా ధోరణికి, తర్కనైపుణ్యమునకు అనుగుణముగా శ్రీ రాజగోపాలాచారిగారు వెల్లడించిరి.

తమ ఉపన్యాసమున రాజగోపాలాచార్యులవారు ఇంగ్లీషు, హిందీ భాషల స్థానమును గూర్చి ప్రస్తావించుచు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మరియు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ప్రభుత్వ భాషగా ఇంగ్లీషు భాషయే ఉండవలెనని ఉద్ఘాటించిరి. శ్రీ రాజగోపాలాచారిగారు హిందీ భాషా ప్రియులు. మన దేశములో హిందీ వ్యాప్తికి కృషిచేసిన పెద్దలలోముఖ్యులు. దక్షిణభారత హిందీ ప్రచార సభకు చిరకాలము అధ్యక్షులుగ పనిచేసి హిందీ వ్యాప్తికి తోడ్పడినవారు. అయినప్పటికిని తత్క్షణమే ఇంగ్లీషు స్థానములో హిందీ భాషను ప్రవేశపెట్టుట సమంజసం కాదనియు మరి కొంత కాలము ప్రభుత్వ వ్యవహార భాషగా ఇంగ్లీషు భాషయే ఉండి తీరవలెననియు వారు చెప్పినారు. ఈ అభిప్రాయము విద్యావంతులైనవారికి చాలమందికి కలదు. కేంద్ర ప్రభుత్వము శ్రీ రాజాజీ వెల్లడించిన యీ అభిప్రాయమును శ్రద్ధగా పరిశీలించినదానికి తగిన విలువ నిచ్చుట అవసరము.

తమ ఉపన్యాసములో శ్రీ రాజాజీ దేశ భాషలను గూర్చి కూడ ప్రస్తావించిరి. మన దేశములోని రాష్ట్రాలలో ప్రభుత్వభాష ఆ రాష్ట్ర ప్రజలు మాట్లాడు భాషయే కావలెనని వారు ఉద్ఘాటించిరి. మన దేశములో యేర్పాటు కానున్న రాష్ట్రాలన్నియును యించుమించుగా భాషా రాష్ట్రాలే (రెండు రాష్ట్రాలు తప్ప) ఇటువంటి పరిస్థితులలో వయోజన వోటింగ్ పద్ధతిమీద ఆధారపడిన మన ప్రజాస్వామ్యమునందు రాష్ట్ర ప్రభుత్వాలభాష ఆ రాష్ట్ర ప్రజలు మాట్లాడు భాషయగుట మిక్కిలి అవసరము. ఈ విషయమై కేంద్ర ప్రభుత్వము మరియు వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించి అవసరమైన చర్య దీసికొనవలెను.

బోధనా భాషను గూర్చి ప్రస్తావించుచు శ్రీ రాజాజి కళాశాల తరగతులలో కూడ మాతృభాషలద్వారా విద్యాబోధన జరుగవలెనని ఉద్ఘాటించిరి. హిందీలో ఉన్నత విద్యాబోధన జరుగు అవకాశాలు ఉన్నప్పుడు వివిధ భారతీయ భాషలలోకూడ అటువంటి అవకాశాలు తప్పక కలవు. హిందీలో సాధ్యమైన పని, వివిధ భారతీయ భాషలలోకూడ తప్పక సాధ్యము కాగలదు. అందుచేత ప్రజల మాతృ భాషల ద్వారా, విశ్వవిద్యాలయ స్థాయిలో కూడ విద్యా బోధన జరుగుట అవసరము. పారిభాషిక శబ్దజాలము ఇంగ్లీషునుండి తీసికొని అన్ని భాషలలో సమానముగా ఉపయోగించ వచ్చునని కూడ శ్రీ రాజాజీ చేసిన సూచన చాల సమంజసమైనది. ఇంగ్లీషుభాషలో మన విద్యార్థులు ప్రావీణ్యము సంపాదించుట మిక్కిలి అవసరము. ఇంగ్లీషువారిమీద, వారి పరిపాలనమీద మనకు గల ద్వేషము, ఇంగ్లీషు భాషమీద కలుగుట సమంజసము కాదు. ఈనాడు ఇంగ్లీషు అంతర్జాతీయ భాష; ఆధునిక విజ్ఞాన భాండారము. అందుచేత ఇంగ్లీషు భాషలో మన విద్యార్థులు తప్పక ప్రావీణ్యము సంపాదించుట అవసరము.

---

### శ్రీమతి విజయలక్ష్మీపండిట్

లండన్, అక్టోబర్ 10

లండన్‌లోని భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మీపండిట్ నిన్న విమానంలో న్యూఢిల్లీకిబయలుదేరి వెళ్ళారు. ఆమె ఒక నెలరోజులు ఢిల్లీలో ఉంటారు.

# ఐక్యకాంగ్రెస్ పార్టీలో చీలికలు తెచ్చిన రంగా

## నాయకుడుగా శ్రీ సంజీవరెడ్డిగారినే ఎన్నుకోవాలని విజ్ఞప్తులు

కర్నూలు, అక్టో 10

కర్నూలు జిల్లా యువజన కాంగ్రెస్ సంఘంవారు శ్రీ ఆర్-వి శేషాద్రిగారి అధ్యక్షతన సమావేశమై 'ఆంధ్రప్రదేశ్ శాసనసభా నాయకునిగా శ్రీ నీలం సంజీవరెడ్డిగారినే ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఆంధ్ర, తెలంగాణా శాసనసభ్యులను కోరుతూ తీర్మానించారు.'

అనంతరం అధ్యక్షులు శ్రీ శేషాద్రిగారు మాట్లాడుతూ యిలా అన్నారు.

'పెద్దనాయకులైన శ్రీ యస్. జి. రంగాగారు నాయకునిఎన్నికవిషయంలో శ్రీ నీలం సంజీవరెడ్డి, శ్రీ కెతవాడ గోపాలరెడ్డి, శ్రీ టంగుటూరు ప్రకాశంపంతులు, శ్రీ బూర్గుల రామకృష్ణారావు, శ్రీ కె. వి. రంగారెడ్డి, శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు, శ్రీ జె. వి. నరసింగరావు, యింకా తదితర ముఖ్యులతో సంప్రదించి ఏకగ్రీవంగా చేసేబదులు ఐక్య కాంగ్రెసు పార్టీలో ఐక్యతను పోగొట్టడం కాల శోచనీయము.

1953 అక్టోబరు 1వతేదీన 1955లో శ్రీ కెతవాడ గోపాలరెడ్డిగారి నాయకుని ఎన్నికలో రెండుసార్లు శ్రీ నీలం సంజీవరెడ్డిగారికి బలంవుండిన కూడా పార్టీ నిర్ణయాలకు క్రమశిక్షణకు లోబడి తమ ఉన్నత పదవిని విరమించారు. కాని అలాంటి యువకులైన శ్రీ నీలం సంజీవరెడ్డిగారినే బలపరచడం శ్రేయస్కరం అందులో రాయలసీమ వారందరు వారి కోసం కృషిచేయాలి' అని అన్నారు. తరువాత యింకా తదితరులు ఉపన్యసించారు.

కర్నూలు పట్టణ మహిళా కాంగ్రెసువారు జిల్లాకన్వీనరు శ్రీమతి కె. జయమ్మగారి అధ్యక్షతన సమావేశమై సంజీవరెడ్డిగారిని బలపరుస్తూ తీర్మానాన్ని చేశారు.

శ్రీమతి జయమ్మగారు యిలా మాట్లాడారు:

"వెనుకబడిన రాయలసీమ తెలంగాణా జిల్లాలు అన్నివిధాల అభివృద్ధి చెందాలంటే రాయలసీమలోఅన్నుంచి నిరంతరం ప్రజాసేవకోసమై పాటుపడుతున్న శ్రీ నీలం సంజీవరెడ్డిగారి కృషివల్లనే నాగార్జునసాగర్, తుంగభద్ర ఎగువకాలువ, పంటకాలువ ప్రాజెక్టులవల్ల రాయలసీమ ప్రాంతాలకు 'సంజీవి'లాగా నీటిపారుదలచేశారు" అని అన్నారు.

### ఆరు నెలల మద్దతు!

### గోపాలరెడ్డికి రంగా

ముస్తాబాద, అక్టో 10

ముస్తాబాదనుండి శ్రీ శంకర వేంకటేశ్వరరావుగారిలా వ్రాస్తున్నారు:

"ఆంధ్రప్రదేశ్ శాసనసభనాయకుడుగా శ్రీ గోపాలరెడ్డిని, శ్రీరంగా అతడు మాసాలపరకు సమర్థించుట మిగుల సంతాపకరము. ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు చేసిన ఘనకార్యాలు శూన్యం. వీరి పరిపాలన శాథ్యశాశూన్యముగ సాగుటచే ఉద్యోగులలో అవినీతి నిర్లక్ష్యము నష్టబుద్ధులు మెండైనవి. ఆంధ్రదేశ ప్రజా బాహుళ్యంలో వీరియందు విశ్వాస అభిమానములుగాని వ్యామోహముగానిలేదు. శ్రీ గోపాలరెడ్డికి వెనుక పూర్తిమద్దెచ్చేవారు, కాళంకసేవారు ఒకప్పుడు కాంగ్రెసుకు జాతీయోద్యమాలకు గర్భశత్రువులైదండించినవారు. రంగాగారు ఒకప్పుడు కాంగ్రెసువాదియై పదవీ వ్యామోహితుడై కాంగ్రెసు సంస్థకే వెన్నుపోటిచ్చి లోకపార్టీం లేవదీసి ఢిల్లీ మొగ్గకేసిరి. వీరి నడవడికలు, పోకడలు ధనవంతులు భూస్వాములపైపు మొగ్గునుగాన కష్టపడి జీవించే వ్యవసాయకులకు, గొర్రెకులకు పాలి శాపులదు, పాటకపు ప్రజలకు పనికిరావు. ఆంధ్రప్రదేశ్ శాసనసభ్యులు ప్రజాబాహుళ్యమునకు సేవచేయాలంటే శ్రీ సంజీవరెడ్డిగారినే నాయకునిగా యెన్నుకొనుట మంచిదని నా పూర్వార్థన."

### శ్రీ సంజీవరెడ్డిగారే సమర్థులు

గుంటూరు, అక్టో 10

శ్రీ చావలి సూర్యనారాయణగారి అధ్యక్షతన గుంటూరు 'కాంగ్రెస్ విహారు'నందు రేపు తేదీన జరిగిన రాజకీయ వాదులు సమావేశమువారు ఈ క్రింద తీర్మానమును ఏకగ్రీవముగా ఆమోదించిరి:

'కాంగ్రెసు సిద్ధాంతములను శిరసావహించి శ్రద్ధతో వానిని అమలు పరచే సమర్థ నాయకోత్తముడు ఇంతవరకు లభించక పోవుటవల్ల యీ సంఘసభ్యులు అత్యంతసుయిన కష్టనష్టముల ననుభవించి యున్నారు. నాయకోత్తముని ఎన్నుకొనుటకు తగిన తరుణము వచ్చినది గాన ఆంధ్ర శాసనసభా సభ్యులు ఇప్పుడు అయత్నపడవలసి యున్నది.

కాంగ్రెసు సిద్ధాంతములను ఆచరణలో పెట్టుచూ గత కాలమందలి అద్భుతమైన కాంగ్రెసు త్యాగశీలములను స్ఫురణకు తెచ్చుచు భవిష్యత్తులో సమానసాంఘిక సిద్ధాంతమునను నరించిన సమాజమును స్థాపించుటలో ఔత్సుక్యముగల చూపునట్టి సమర్థుడైన యేకైక నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డిగారేనని మా దృఢ నిశ్చయము.

స్వాతంత్ర్య దీపికల వెలుగొందించినవారి ఐక్యకరమునుండి వెలువడిన యీ తీర్మానమును ఆంధ్ర-తెలంగాణా ఉభయ శాసనసభా సభ్యులు ఆలకించి తప్పక ఆదరించి శ్రీ సంజీవరెడ్డిగారి సామర్థ్యమును యీ సమయమున సర్వులందరలకు విజ్ఞప్తిచేయుచున్నాము."

## గౌడుల బకాయాల గూర్చి సభ

హైదరాబాద్, అక్టో 10

శ్రీ జి. నారాయణ గౌడు ఇలా వ్రాకటిస్తున్నారు:

గౌడుల బకాయాల గురించి వ్రాకాపగిర్జీకోతీలో సభజరుగును. కాని 9-10-56 నాడు ముస్తాబదులందరు సభకు హాజరు కావలసినది అని ఎం-ఎల్-ఏ- బుచ్చయ్యగారు ఈ మధ్య స్థానికదినపత్రికలో ప్రకటించినారు- ఆ ప్రకటనానుసారముగా 9వ తేదీనాడు చాలామంది రాకపోయినప్పటికిని దాదాపు 250 మందివచ్చిరి- ప్రకాపగిర్జీకోతీ దగ్గరకు వెళ్ళి వారు విచారించగా "ఇక్కడ ఈ రోజు సభలేదని గేటుకీపరు తెల్పినాడు-" ఎం-ఎల్-ఏ- బుచ్చయ్యగారు ప్రకటించనైతే ప్రకటించియున్నారు కాని వారు సభకు తగిన ఏర్పాట్లు ఏమియును చేయలేదు- 9వ తేదీనాడు 'ఈ రోజు సభ సమావేశము జరుగదని' చెప్పుటకైనా అక్కడకు వెళ్ళలేదు.

ఇంత అజాగ్రతా పనిచేసేవారు గౌడుల బకాయాలను ఏమి మాపు చేయిస్తారో బోధపడుటలేదు- ఎంతో దూరమునుంచి ఎన్నియో ఖర్చులను భరించి సభకొరకై చాలామంది వచ్చినారు- కనీసము 2,000 రూపాయిలైనా ఈ సభ పేరట అనవసరముగా ఖర్చయి ఉండవచ్చును- ఇంత అజాగ్రత్తగా పనిచేయుట ఇప్పటి నుండియైనా మానవలెను.

## న్యూయార్క్‌లో కృష్ణమీనన్

భద్రతామండలి సభ్యులతో సంప్రతింపులు

న్యూయార్క్, అక్టో 10

భారతప్రభుత్వ మంత్రి వి-కె-కృష్ణమీనన్ సోవియట్ విదేశాంగ మంత్రి షెపిలోవ్‌ను కలుసుకగలరని న్యూయార్క్‌లోని భారతీయవర్గాలు నూహిస్తున్నాయి.

నిన్న లండన్‌నుండిఇక్కడికి కృష్ణమీనన్ వచ్చారు. బ్రిటిష్ విదేశాంగ కార్యదర్శి సెల్విన్ లాయిడ్ తోను ఈజిప్టు విదేశాంగమంత్రి మహ్మద్ తోను, యుగోస్లావ్ విదేశాంగ ఫౌజీ కార్యదర్శితోను కలసి మాట్లాడారు- శ్రీ మీనన్ భద్రతామండలి యొక్క సభ్యులందరితోను సూయజ్ విషయమై సంప్రతింపగలరు.

---

## 18 రాజ్యాల సమావేశం

సూయజ్ సమస్యపై పరస్పరం చర్చలు

న్యూయార్క్, అక్టో 10

సూయజ్ కాలువ అంతర్జాతీయ కంట్రోలుకు సుముఖంగా గల 18 రాజ్యాల కమిటీ నిన్నసాయంత్రం సమితి ప్రధాన కార్యాలయంలో సమావేశమయింది. భద్రతామండలి సభ్యులు కానట్టి రాజ్యాలను యీ సూయజ్ వివాద చర్చ సందర్భంలో ప్రత్యేకంగా ఆహ్వానించాలని మండలి రహస్య సమావేశంలో ఈ సమస్యా పరిష్కారానికై అభివృద్ధి సూచనలు ఏమైనా కాన్పించినదీ లేనిదీ వివరించాలని కోరినది.

ఈ సమావేశం 20 నిమిషాలసేపు జరిగినది. సెల్విన్ లాయిడ్ అధ్యక్షత వహించారు.

భద్రతా మండలి సమావేశమవుతున్న తరుణంలో యీ రాజ్యాలు సమావేశమవడం ఇది మొదటిసారి అని, ఈసమావేశం ఏ అభిప్రాయానికి వచ్చుటకు, ఒకరి అభిప్రాయాలు నొకరు పరస్పరం మార్చుకొనుటకు ప్రయత్నం జరిగినదని ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలుపబడినది.

నిన్న యు-ఎన్- విదేశాంగకార్యదర్శి సూయజ్ కాలువ వినియోగదారులసంస్థ ఏర్పడటం ఆవశ్యకమని ఇది ప్రస్తుత సంప్రతింపులను వివాద పరిష్కారానికి తోడ్పడగలదని అన్నారు.

---

## శాసనసభలో మూడుబిల్లుల ప్రతిపాదన

తునికి ఆకులకోతను క్రమబద్ధం చేయడానికి ఒక బిల్లు

హైదరాబాదు, అక్టో 10

హైదరాబాద్ శాసనసభలో నేడు మూడు బిల్లులు ప్రవేశపెట్టబడినవి.

ఆర్థిక మంత్రి వినాయకరావు పట్టికి ఇచ్చువారి నవరణ బిల్లును ప్రవేశపెట్టినారు. ఇది 1956 హైదరాబాదు మనీలెండర్స్ ఆర్డినెన్స్‌స్థానే ప్రతిపాదింపబడినది.

పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి గోపాల్‌రావు ఎక్పోటే హైదరాబాదువడ్డీ వ్యాపారస్తుల లైసెన్సుకు సంబంధించిన బిల్లును ప్రతిపాదించినారు-

రెవెన్యూ అధికారి శాఖల ఉపమంత్రి పి- హనుమంతరావు హైదరాబాదు తునికిఆకులబిల్లును 1956ప్రవేశపెట్టారు- ప్రభుత్వపు అడవులనుండి బీడీ వ్యాపారస్తులు ఇష్టమొచ్చినటులతునికి ఆకుల కోసుకొని పోకుండా క్రమబద్ధం చేయుటకు ఈ బిల్లుఉద్దేశిస్తున్నది-

# రంగాగారి సామరస్య దూరమైన ధోరణి

## కర్నూలు డి. సి. సి. అధ్యక్షుని విస్పష్ట వివరణ

కర్నూలు, అక్టో 10

కర్నూలు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్యగారు యీ క్రింది విధంగా ప్రకటించుచున్నారు:

"ఆంధ్ర రాజకీయ రంగములో తిరిగి అలజడి ప్రారంభమయినది. నూతన ఆంధ్ర ప్రదేశ్ నిర్మాణముతోపాటు నాయకత్వపు సమస్య అవతరించి తిరిగి కాంగ్రెసు వర్గములో అంతః కలహములకు దారితీయుచుండుట దుర దృష్టము కాని ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయ రంగములో దీర్ఘకాలానుభవమున్నవారికి మాత్రము యిది అంత ఆశ్చర్యము గల్గించదు. శ్రీ రంగాగారు వారి అనుయాయులు, గడచిన కాలములో నిర్వహించిన పాత్ర, యిక అవలంబించబోవు విధానము గమనించిన చరిత్రపునరావృత్తము కాగలదేమోయని తోచుచున్నది. పోతులు జీవించి కాంగ్రెస్ స్వచ్ఛ కళలతో ప్రకాశించుచుండిన రోజులలోనే శ్రీ రంగాగారు కిసాన్ వర్గములాంటి సంస్థలు నెలకొల్పి, ఆంధ్రదేశములో కాంగ్రెస్ పతనమునకు తన వర్గ ప్రాబల్యములకు పునాదులు వైచిరి. ప్రజా స్వామ్యమందు వారికి, వారి అనుయాయులకు ఎంతమాత్రమునమ్మకములేదు. రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్ష పదవికి శ్రీ సంజీవరెడ్డిగారితో, చీరాలలో పోటీచేసి నెగ్గిరి. తిరిగి విజయవాడలో జరిగిన ఎన్నికలలో ఓడిపోయిరి. తనతో ఓడిపోయిన శ్రీ సంజీవరెడ్డి వర్గము ప్రజాస్వామ్య నిర్ణయమునకు బద్ధులై కాంగ్రెస్ సంస్థలోనే నిలచిపోవడమేగాక, శ్రీ రంగాగారితో సహకరించగా తాము మాత్రము, విజయవాడ పరాభవానంతరము శ్రీ సంజీ[illegible] పూర్వకరికా [illegible] కాదని నిరాకరించి, కాంగ్రెస్‌కే పదవిపెట్టి, ఆంధ్ర కేసరి శ్రీ ప్రకాశం పంతులగారితో కిసాన్ మజ్దూర్ ప్రజా పార్టీని స్థాపించిరి. తిరిగి దానిలో శ్రీ ప్రకాశంగారితో పొత్తుకుదరక వెంటనే విడిపోయి కృషికార్ లోక్ పార్టీని స్థాపించి 1951 ఎన్నికలలో దాదాపు ఆంధ్రదేశమును అభివృద్ధి నిరోధిక శక్తుల ప్రాబల్యమునకు లోనగునట్లు చేసిరి. శ్రీ సంజీవరెడ్డిగారు కాళహస్తి ఉప ఎన్నికలలో, తన అనుయాయులలో కొందరు కాదన్నను, కాంగ్రెసును ఓడించుటకు వీరు, వీరి వర్గము చేరి చేసిన ప్రయత్నములు అందరికి తెలిసినదే! ఆంధ్రరాష్ట్రనిర్మాణ సమయములో శ్రీ సంజీవరెడ్డిగారు నిస్వార్థ హృదయముతో దేశశ్రేయస్సును కాంక్షించి శ్రీప్రకాశంగారిని, ముఖ్యమంత్రిగా చేసి ఉన్నప్పటికీ తాను శాసనసభా కాంగ్రెసుపార్టీ నాయకుడుగా కాంగ్రెసు ప్రతిష్ఠను యినుమడింపచేసిరి- అటువంటి ప్రభుత్వమును, కమ్యూనిస్టులతో చేతులుకలిపి, పదద్రోసి రంగాగారు, వారి సహచరులు తిరిగి ఎన్నికల అనంతరము శ్రీసంజీవరెడ్డిగారు, తనకు పార్టీలో బలమున్నప్పటికిని, శ్రీ భక్తవత్సలంగారి కాంగ్రెసు పెద్దలు ఆదేశమును శిరసావహించి, సామరస్యమును కాంక్షించి శ్రీ గోపాలరెడ్డిగారి ఏకగ్రీవనాయకత్వ ఎన్నికలకు సమ్మతించిరి- కాని శ్రీ రంగాగారు వారివర్గం తిరిగి కాంగ్రెసులో చేరినప్పటినుంచి, మామూలాకు ఎంత ప్రాతిపదికయు యిస్తారు? అని పేరాలు సాగించడము స్వర్గీయ శ్రీ నీరుకొండ వెంకట రామారావుగారి స్థానములో తమ లోకశక్తిపార్టీవారినే, నియమింపవలెనని పట్టుపట్టడము వారి సామరస్య వైఖరికి నిదర్శనమా? తిరిగి యిప్పుడు తానుముఖ్యమంత్రిగా కావలయునని, 'సంతకాల ఉద్యమమును ప్రారంభించి, తనకు అవకాశం లేకపోగా యింతవరకు శ్రీ గోపాలరెడ్డిగారిని అసమర్థుడని బహిరంగముగ విమర్శిస్తున్న శ్రీ హరే, యీ రోజు అదే గోపాలరెడ్డిగారితో లాలూచిపడి ముఖ్యమంత్రి పదవికి ప్రయత్నించిరి- కాని అదికూడా ఫలించకపోగా, తనకు అవకాశాలులేవని తెలుసుకొని, శ్రీగోపాలరెడ్డిగారితో ఆరునెలల ఒడంబడిక కుదుర్చుకొని సామరస్యాన్ని సాధించినానంటూ పత్రికా ప్రకటన చేయడం యిక్కడ [illegible] పూర్తిగా [illegible] పత్రికలను [illegible] శ్రీ [illegible] పంపిణీ [illegible] కారము కుదరించి [illegible] దానికి మారుగా, కాంగ్రెసుపార్టీలో అధిక సంఖ్యాకుల విశ్వాసమును కల్గియున్న శ్రీ సంజీవరెడ్డిగారినికాదని, శ్రీ గోపాలరెడ్డిగారిని బలపరుస్తూ పత్రికా ప్రకటన చేయడం శోచనీయము.

---

లాలగూడాలోని సాయినగర్ శ్రీ సాయిబాబా మందిరం తరఫున విజయ దశమి రోజున 14వ తేదీన పూజలు బీదలకు అన్నదానము జరుపబడును. సాయింత్రము శ్రీ సాయిబాబా చావడి ఉత్సవము భజనలతో కోలాహలంపు జరుపబడును- ఈ ఉత్సవం 16 సం॥ల నుండి జరుగుచున్నది.

---

సికింద్రాబాదు సబ్‌కోర్టులో

S. C. Suit No. 66/1 Of 1956.

సోదుల నారాయణ వాది.

VS

దంతూరి రాములు. ప్రతివాది.

దంతూరి రాములు, తండ్రి పేరు వాదికి తెలియదు. హిందు, వయస్సు 40 సం॥లు వృత్తి వ్యాపారము, నివాసము H. No. 4- 191 చింతలబజారు, బోల్లారం.

ఈ నెంబరు లోని వాది నీపై రూ. 554-3-9 లకు దావావేసియున్నాడు. నీకు ఎన్ని పర్యాయములు దావాసమనులు పంపించినను నీకు ముట్టనందున 16-10-56 తేదికి నీ హాజరుకొఱకై వాయిదా వేయబడినది. సదరురోజున ఉదయము 10-30 గం॥ లకు పై కోర్టు వారి ఎదుట హాజరై నీకుగల ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిఎడల నీ పరోక్షమందు దావా తీర్మానింపబడునని ఇందు మూలముగా తెలియపఱచబడుటమైనది.

ఈ కోర్టు ముద్రతోను, నాచేవ్రాలుతోను 5-9-56 తేదీన ఇవ్వబడినది.

బై ఆర్డరు
సి. గోపాలకృష్ణయ్య
సూపరింటెండెంటు, డిస్ట్రిక్టుకోర్టు
సికింద్రాబాదు.


దగ్గు, జలుబు, పడిశము కొరకు
★ 'జిందా తిలస్మాత్' వాడండి. ★
30 సంవత్సరముల నుండి ప్రజా సేవ చేయుచున్నది.
(Univarsal)

## ఆంధ్ర-మద్రాస్ సరిహద్దులు

### మద్రాసు ఆర్థికమంత్రి వివరణ

మద్రాసు, అక్టో 10

మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి శ్రీ సి- సుబ్రహ్మణ్యం నిన్న విలేఖరులతో మాట్లాడుతూ మద్రాసు, ఆంధ్రరాష్ట్రాలమధ్యనున్న సరిహద్దు తగాదాలు రాష్ట్రాల పునర్నిర్మాణానంతరం ఏర్పడే యితర సరిహద్దు సమస్యలవంటివి కావని అభిప్రాయం వెల్లడించారు.

కేంద్రప్రభుత్వం కూడా మద్రాసు ప్రభుత్వం వెల్లడించిన యీ అభిప్రాయంతో ఏకీభవించినట్లే తనఫిల్లీ దర్శనవల్ల తెలిసిందనికూడా శ్రీసుబ్రహ్మణ్యం అన్నారు.

మద్రాసు-ఆంధ్ర సరిహద్దు తగాదాల పరిష్కారానికి ప్రత్యేక సరిహద్దు కమిటీని వేయాలని కేంద్రానికి తాము చెప్పిన దానిపై ఇంకా సమాధానమేమీ రాలేదని కూడా ఆయన అన్నారు-ఆ సమాధానానికే తాము ఎదురుచూస్తున్నామనిసుబ్రహ్మణ్యం తెలిపారు.

## మెహతాబ్ కలకత్తా రాక

బొంబాయి, అక్టో 10

కలకత్తాకు అక్టోబర్ 16వ శ్రీ హరేకృష్ణ మెహతాబ్ రానున్న సందర్భంగా భారీయెత్తున సన్మానాలూ స్వాగతాలవు ఏర్పాట్లు జరుగుతున్నట్లునని శ్రీ మెహతాబ్ తన్నిరు పెంగాళీలో వరదలవల్ల నష్టపడిన వారి పట్ల సానుభూతి సూచకంగా అటు వంటి సన్మాన సభలన్నీ రద్దుచేయవలసిందని సమావేశకర్తలకు తెలిపారు.

బొంబాయి గవర్నర్‌గా 14వ సంవత్సరపదవిని విరమిస్తున్న శ్రీ మెహతాబ్ మెయిలులో 16వ తేదీన కలకత్తా చేర్తారు.

## [illegible]రూంలో హత్య

[illegible] అక్టో 10

[illegible] ఒక బార్ రూములో వాదోపవాదాలు సంభవించి బిదరకు 39 సంవత్సరాల వ్యక్తిని ఒకరు కాల్చిచంపివేశారు. ఆ చనిపోయిన వ్యక్తి అయిదుగురు పిల్లల తండ్రి. అతడు డిటెక్టివ్ కూడాను.

## సి.ఐ.బి. ఇండ్లపై జరిగిన ఖర్చు

### అసెంబ్లీలో స్థానికస్వపరిపాలన మంత్రి వివరణ

హైదరాబాద్, అక్టోబర్ 10

1945 కు పూర్వం నగరంలో సిటీ ఇంప్రూవ్‌మెంట్ బోర్డు నిర్మించిన క్వార్టర్లు 3869 అతర్వాత 1051 క్వార్టర్లు నిర్మింపబడినవి.

ఇంజనీర్లు ఈ ఇండ్లు మూడుదినవత్సరాలవరకు మనగలవని మాత్రమే అంచనావేయలేదా?అని ఒక సభ్యుడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాలసమయంలో అడుగగా శ్రీగోపాల్‌రావు ఎక్కోటే ఆనమాచారం సరికాదని ఈ ఇండ్లు 80 సంవత్సరాలవరకు మనగలవని ఇంజనీర్లుఅంచనావేశారని తెలిపారు.

ఇంకొక ప్రశ్నకు సమాధానమిస్తూ సి.ఐ.బి. బ్లాకులు కట్టడం ప్రారంభమయినప్పటినుండి ఇప్పటి వరకు రు. 86,83,254 ఖర్చుచేయబడినదని ఇంకు లో భూమిఖరీదు రోడ్లు వేయుట నీటిసరఫరా డ్రయినేజి ఎలక్ట్రిసిటీ మెయిన్లు వేయుట మున్నగునవి చేర్చబడలేదని ఈబ్లాకులపైన వసూలుచేయబడిన కిరాయా రు. 5275803 అని తెలిపినారు ఇండ్లు విక్రయించేప్పుడు ఈమొత్తం లెక్కలోనికి తీసుకొనబడదు. ఇండ్లపరిస్థితినిబట్టి ఖరీదులో తగ్గింపు చేయబడుతుంది. 1945 కు పూర్వం కట్టబడిన ఇండ్లకు అసలు ఖరీదులో 130 శాతం పెంచబడినది. భూమిఖర్చు గూడా లెక్కకట్టబడినది.

## పులుల బీభత్సం

దోనిపాముల, అక్టో 10

నల్లగొండ జిల్లాలో చేరిన దోనిపాముల గ్రామములో ఒక మాంసంనుండి చిరుత పులులు మూడు నాలుగు కలిసి, రాత్రిపూట పశువులదొడ్ల మీద దాడిచేస్తూన్నవి- ఒక హరిజనుడైన తిప్పర్తి ముత్తయ్య దొడ్డిపైబడి మూడు ఆరకకుపోవు పశువులను తినినవి- ఈ విషయమును జిల్లాకలెక్టరుగారికి తెలిపినప్పటికీ యేలాటి సహాయము లభించలేదని తెలుపుచున్నది.

[illegible] అనగా, బంగారిగడ్డ, నెర్నట, జీగిలు [illegible], కింకలకల్లులలో రాత్రిపూట దొడ్లపై నక్కగాక, పూర్తిగూడ అవి స్వేచ్ఛగా తిరుగాడుతూ వున్నవి- ఈ గ్రామాలలో పశువులు చేసేవారు ఉన్నప్పటికీ ప్రభుత్వం కుక్కలు మంజూరు చేయలేదు.

## హైద్రాబాద్‌లో రు. 2 కోట్ల సంపత్తి దానం

### సేకరింప బడాలని వినోబాజీ ఆశాంక్ష

హైద్రాబాద్, అక్టో 10

హైద్రాబాద్ భూదాన సమితి కన్వీనర్ శ్రీ కేశవరావు ఆచార్య వినోబాభావేను కలియుటకై కోయంబత్తూర్‌కు వెళ్ళి ఇక్కడి భూదాన కార్యకర్తల మనస్సులందు దేధిస్తున్న ప్రశ్నలకు సమాధానాలను గ్రహించి హైద్రాబాద్‌కు తిరిగివచ్చారు. వీరి వెంట హైద్రాబాద్ ప్రభుత్వ రెవెన్యూ ఉపమంత్రి పి. హనుమంతరావుగారుగూడా కోయంబత్తూర్‌కు వెళ్ళివచ్చారు.

వచ్చే జనరల్ ఎన్నికలలో భూదాన సమితి కార్యకర్తలు తటస్థంగా ఉండాలని ధర్మపురిలో సర్వసేవాసంఘం ఈ సందర్భంలో చేసిన తీర్మానమును మీరు అనుసరించాలని ఏ రాజకీయ పక్షంవైపు వహించగూడదని వినోబాభావే కేశవరావుగారికి తెలిపారు.

భూదానము కొరకు ప్రభుత్వము నుండి ఏమేరకు సహకారాన్ని ఆశించాలి అన్న ప్రశ్నకు ప్రభుత్వం ఈ ఉద్యమానికి ఎంత సహాయంచేసినా స్వీకరించవచ్చునని అయినాభూదాన కార్యకర్తలు ఎవరిపైన ఆధారపడక తమవనిని తాము చేసుకొనాలని సమాధానమిచ్చారు. భారతసేవక సమాజం ఖాదీ మరియు గ్రామపరిశ్రమల బోర్డులాంటి సంస్థలు ఇచ్చే సహాయ సహకారములగూర్చి భూదానం అభివృద్ధిగాంచిన గ్రామాలలో యీ సంస్థలు తమ కార్యకలాపాలను ఎక్కువగా కేంద్రీకరించాలని అన్నారు.

ఆంధ్ర-తెలంగాణాల లీనీకరణను గూర్చి ప్రస్తావిస్తూ ఆంధ్ర ప్రాంతం ఉదారంగా భూమిదానం చేయాలని హైద్రాబాద్‌లోని ఉర్దూ ఆంధ్రలో గూడా హిందూరూపంలో ప్రచారం చేయాలడాలని, హైద్రాబాద్ భూదాన సమితి అధ్యక్షుడు హైద్రాబాద్ అనగా తెలంగాణా జిల్లాలలోనే పని చేయడం సముచితం అని వినోబాజీ సలహా ఇచ్చారు.

భూదాన సంపత్తి దానములకు గల సంబంధాలగూర్చి హైద్రాబాద్ రాష్ట్రంలో రెండులక్షల ఎకరాల భూమి సేకరింప బడినదని హైద్రాబాద్ సికింద్రాబాద్ నగరములలో రు- 25 లక్షలు కాక మొత్తం రాష్ట్రాన్ని కలిపి రు. 2 కోట్లు సంపత్తి దానంగా సేకరింప వలెనని కోరారు.

హైద్రాబాద్‌కు తిరిగి ఎప్పుడు రానున్నారు అని అడుగగా మహబూబ్ నగర్ జిల్లాలో రెండులక్షల ఎకరాల భూమి సేకరించుటకు వాగ్దానం జరిగి ఉన్నదని ఆవాగ్దానం పూర్తిఅయినతర్వాత అక్కడికిరాగలనని అన్నారు.

## థాయిలాండ్ ముస్లిం ప్రతినిధి వర్గం

### ఈజిప్టు అధ్యక్షునితో చర్చలు

కైరో, అక్టోబర్ 10

థాయిలాండ్ ముస్లింలకు ఇస్లామిక్ కాంగ్రెస్ ఇవ్వవలసిన సాంస్కృతిక సహాయాన్ని గూర్చి వివరాల సిద్ధంచేయుటకు ఇక్కడికి వచ్చిన థాయిలాండ్ ముస్లింల ప్రతినిధివర్గం ఒకటి నిన్న ఈజిప్టు అధ్యక్షులు నాసర్‌ను కలిసినది.

ఈ రాయబారవరం చేస్తున్న కృషి విజయవంతంకావాలని నాసర్ కాంక్షించారు.

బాంగ్ కాక్‌లో ఒకముస్లింఆస్పత్రి నిర్మాణానికి ఇస్లామిక్ కాంగ్రెస్ 60 వేల ఈజిప్టు పౌండ్లను విరాళంగా ఇచ్చుటకు నిర్ణయించింది.

## అబ్కారి బకాయదార్ల సమావేశము

హైద్రాబాద్, అక్టో 10

నిన్న జరుగవలసిన అబ్కారి బకాయదార్లసభ, కొన్ని అనివార్యమగు కారణములచేత వాయిదా వేయబడినది.

ఇదేరోజు అఖిల భారతములో సమావేశము సేలుపబడును. అందుకు సంబంధించిన కరపత్రాలు మరియు ఆహ్వానాలు ప్రతి తాలూకాకు పంపబడును అని శ్రీ ఎం- అయ్యయ్య (ఎం-ఎల్-ఏ) తెలుపుతున్నారు.

## కార్మిక సమ్మెలు వివాదాలు

### ప్రభుత్వం జోక్యం కల్పించుకొని పరిష్కరించాలని శ్రీ దేశ్‌పాండే

హయిద్రాబాద్, అక్టో 10

రాష్ట్రశాసన సభ ప్రతిపక్ష సభ్యులు వి. డి. దేశ్‌పాండే రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు కార్మిక మంత్రులు కార్మిక వివాదాల సామరస్య పూర్వకంగా పరిష్కరించాలని ఈ వివాదాల నిర్లక్ష్యం చేయుటవల్లనే కుట్టిశోను, ఉభయ నగరాలలోను కార్మికుల సమ్మెలు జరుగుతున్నవని పేదుకరవిజ్ఞప్తిని చేశారు.

శ్రీ దేశ్‌పాండే ఇలాతెలిపారు: హుట్టీబుగారు గనికార్మికులుసమ్మె చేయుమొకలుపెట్టి నేటికి మూడు వారాలయింది. 12 వందల కార్మికులు ఈ సమ్మెలో తగుల్కొని ఉన్నారు. హయిద్రాబాద్ నగరంలోనుళయిదుళోజాలబట్టి జాలుగుపేల మందికార్మికులు సమ్మె చేస్తున్నారు. ప్రజలకు ఈ సమ్మెలవల్ల అసౌకర్యం కలుగుతుండగా జాతీయ ఉత్పత్తికి నష్టం కలుగుతుండగా ఎవరూ నిర్లక్ష్యం చేస్తూఉండలేదు. కార్మికుల డిమాండ్లు న్యాయసమ్మత మయినవి, త్వరలో పరిష్కరింప వలసిన ఆవశ్యకత కలవి. చాలా కాలంనుండి ఇవి అపరిష్కృతంగా నిలచి ఉన్నవి. రాష్ట్రాల పునర్నిర్మాణం వల్లప్రభుత్వం ఇంతకన్నా ముఖ్యమయిన సమస్యలలో తగుల్కొని ఉండవచ్చును, అయినా వీరి సమస్యల పరిశీలించి తాత్కాలిక సహాయాన్ని అయినా చేయవలసి ఉన్నది.

## వైద్య విజ్ఞానాభివృద్ధి

### విజయవాడ దేశీయ వైద్య సభలో ప్రముఖుల ఉపన్యాసాలు

విజయవాడ, అక్టో 10

మింబిసాదుని ఆస్థాన వైద్యుడైన జీవకుడు- సులభ మీపుల జ్ఞానప్రదర్శించి- బుద్ధునికి మలబద్ధకం నయం చేయించాడు. ఇలాంటి సమస్త ప్రాణుల పాలుచే జాటుచేయించి సుశ్రుతుడు చికిత్సచేసి నయంచేశాడు. ఇంకా యిల్లాంటి అపురూపమైన అమూల్యమైన చికిత్సా విధానాలెన్నో ఆయుర్వేదము నందణిగి మణిగి యున్నవి. ఆయుర్వేదంలో విజ్ఞానాన్ని వృద్ధిచేసుకొని, అనుభవానికి గొని తెచ్చి రోగార్తులకు స్వాస్థ్య సంరక్షణ చేయవలసిన బాధ్యత ఆయుర్వేద వైద్యులపైనపడుంది. క్షయరోగానికి, పక్షవ్యాధికి గొప్ప చికిత్సా విధానాలు ఆయుర్వేదంలో వున్నాయి. పురాణాలలో, ఉపనిషత్తులలోగల ఈ విజ్ఞానాన్ని వెల్లగించి అందరికీ అందుబాటులోనికి తెచ్చి ఆయుర్వేదాన్నభ్యాన్ని బాటవలసిన ధర్మం కర్తవ్యం ఆయుర్వేద వైద్యులెల్లరిపైనా గలదు. ఆయుర్వేద వైద్యమంటూ- ఆయుర్వేదాన్నపఖ్యాతి పాడ్చేసే నడవడికను విడనాడవలసినదిగా వైద్యుల గోరుదున్నాను. అంటూ శ్రీ ప్రకాశదంద్ర శత వధిగారు 7వ తేదీన విజయవాడ దేశీయ వైద్యసంఘ ప్రారంభోపన్యాసంచేస్తూ నుడివినారు.

ఆయుర్వేదంలోని శస్త్రకర్మ చికిత్సా విధానాలు, రసాయన వాజీకరణ చికిత్సా విధానాలెన్నో ప్రజల ఆయురారోగ్యముల సభివృద్ధి కేయనట్టివి గలవు. వాటిని ఆచరణలో ఆయుర్వేద వైద్యులు పెట్టవలసిన దిగా ఆయన కోరినారు.

కవిరాజ మోహన్‌గారి అధ్యక్షతను విజయవాడ దేశీయవైద్యసంఘ వార్షికోత్సవం నెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగినది.

---

హైద్రాబాద్, అక్టోబర్ 10

వైశ్యవిద్యార్థి వసతిగృహము (హైద్రాబాద్) భవననిర్మాణము నకు మిర్యాలగూడెం వాస్తవ్యులు శ్రీ జె. ఆదినారాయణ గుప్త అడ్వొకేటుగారు 2500 రూపాయల విరాళ మొసంగిరి.

## సౌందర్య పోటీకి నిరాకరించిన యువతి

లండన్, అక్టో 10

'మిస్ వరల్డు' ప్రపంచ సౌందర్య రాణి పోటీకి ఆదిలో పాల్గొనుటకు నిశ్చయించుకొని తీరా పదుయానికి అట్టి పోటీనుంచి విరమించుకొనినట్లు యించు కున్నానని 'మిస్ న్యూజీలాండ్' అనబడు కుమారి జెనెట్ డి మాన్ టాక్ ప్రకటించింది.

కుమారి డి. మాన్‌టాక్ 20 సంవత్సరాలవదుకు. 'మిస్‌వరల్డు'పోటీకి పరీక్షకుల ముందు బేథింగ్ సూట్ (అనగా స్నానానికి ముందు ధరించు అంగ వస్త్రములు) లో తేర్పడానికి తన నిరాకరణను తెలిపి పోటీ అభ్యర్థులనుండి తనపేరుతీసివేయవలసిందిగా అభ్యర్థించింది.

## దక్షిణ రైల్వే

### నవంబర్ 1 నుండి తొమ్మిది డివిజన్‌ల ఏర్పాటు

మద్రాస్, అక్టో 10

1956 నవంబర్ మొదటి తేదీ నుండి దక్షిణ రైల్వేలో ఎనిమిది జిల్లాలు ఉండగలవు- అందు అయిదు డివిజన్‌లు విజయవాడ మదురై తిరుచిరాపల్లి మద్రాస్ అలాగాకోట్ తేదీ నుండి అస్తిత్వంలోనికి వచ్చినవి- అక్టోబర్ 31వ తేదీన మిగతా డివిజన్‌లలో మైసూర్, హుబ్లీలు ఏర్పరచబడగలవు.


4 వ సంయుక్త వారము

మోహన్ సేగల్ వారి

న్యూ ఢిల్లీ

తారాగణం:- వైజయంతిమాల, కిషోర్ కుమార్, జబీన్, నాజిర్ హుస్సేన్.

సంగీతము:- శంకర్ జైకిషన్.

దర్శకత్వం:- మోహన్ సేగల్.

లిబర్టి

హైద్రాబాదు.

రాయల్

హైద్రాబాదు.

నేడు 2 ఆటలు:- 6-30, 9-30 Koll

శ్రీ సినీ కార్పొరేషన్ రిలీజ్.

(Trupix)

14 వ సంయుక్త వారము.

గురుదత్ వారి 'సి- ఐ- డి'

ప్యాలెస్ అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

(Trupix) విజయ రిలీజ్.

రేపు సా॥ 2-30 గం॥ తగ్గింపు రేట్లలో ప్రత్యేక మ్యాటినీలు.

శోభనాచలవారి.

'కీలుగుఱ్ఱం'

(తెలుగు)

తారాగణం;- అంజలి, నాగేశ్వరావు.

Trupix అశోక్- హైద్రాబాద్.

నేటి రాత్రి నేటి రాత్రి

నవకేతన్ వారి

"ఫన్ టూ ష్"

-: తారాగణం :-

శీలారమణి, కె. ఎన్. సింగ్, కుమ్ కుమ్, భగవాన్ సిన్హా.

అశోక్ అండ్ మనోహర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

Trupix జగత్ పిక్చర్ విడుదల.

11 వ సంయుక్త వారము

అనుపమ వారి

'ముద్దుబిడ్డ'

(తెలుగు)

నటీ నటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం,

రీగల్ హైద్రాబాద్.

Cima.

కులీజమ్ అకస్మికంగా వచ్చే ప్రతిరోగానికిచికిత్స

అన్నివిధాలనొప్పులకు, దెబ్బలకు గాయములకు, వాపులకు, ప్లేగు కాల్రా, విషపురుగుల, కాట్లకు దివ్యౌషధం. సర్వవిధాలపాట్ నొప్పులను మాన్పును.

ఒకసీసాసదాసమీపంలో ఉంచుడి

ఫెల- 3 మాసాలు- 0-6-0

6 మాసాలు- 0-11-0

1 తులము - 1-4-0

అమాయిదర్ అండ్ కంపెనీ.

గొప్ప తరగతి ఉలెన్ స్యూటింగ్స్

రయన్ ఫ్యాబ్రిక్స్, సిల్కు షర్టింగులు.

ఒక శతాబ్దమునుండి ప్రఖ్యాతిచెందిన కేంద్రము.

ఆర్. పెంటోజి

పత్తర్‌గట్టి, ఫోన్. 4769. హైద్రాబాద్:.

పండుగలకొరకు ప్రత్యేక సెలక్షన్.

A.A.

పండుగ దినముల కొరకు




శ్రేష్ఠమైనవి వేడికొనండి.

Bata

## రిజర్వు సైనిక దళాలు

సూయజ్ పరిష్కారం వరకు బ్రిటన్ నిలిపే సూచన

లండన్, అక్టో 10

ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ గమాల్ అబ్దెల్ నాసర్ సూయజ్ కాలువను జాతీయీకరణ చేయడంవల్ల బ్రిటన్ ప్రభుత్వం రిజర్వు సైన్యాన్ని తన్నించే అవకాశం లేదని బ్రిటన్ ప్రధాని కార్యాలయంనుండి ఒక అధికార ప్రకటన నేడు వెలువడింది. ప్రకటనలో ఇలా ఉంది.

పార్లమెంటు ఆమోదాన్ననుసరించి ఆగస్టునాటంలో రిజర్వుసైనిక దళంలో చేరిన వారందరు సైన్యంలోనే ఉండగలరు. ఈ సైనికులు అవసరాన్ని బట్టి ఆయా సైనికదళాలను పర్యవేక్షిస్తూ ఉంటూ, సమయ నిరీక్షణకై వేచి ఉంటారు.

సూయజ్ సమస్య ఇంకవరకూ పరిష్కరింపబడలేదు కాబట్టి అత్యవసర సైనికదళంలో చేరిన వారిని విముక్తి చేయు అవకాశం కలుగలేదని ప్రకటన పాఠం చెబుతుంది.

---

### ఇండియా ఐ. ఎ. యఫ్ జట్టు ఇరాన్ ప్రయాణం

న్యూఢిల్లీ, అక్టో 10

ఇంపీరియల్ ఇరాన్ సైనిక దళ ఫుట్‌బాల్ సంఘం ఆహ్వానంపై ఇండియా సైనిక దళ ఫుట్‌బాల్ జట్టు పదిరోజుల కొరకు ప్రయాణమై ఇరాన్‌కు వెళ్ళుతున్నది.

ఈ ఫుట్‌బాల్ జట్టుకు బ్రిగ్ కమాండర్ టి. యం. అగర్‌వాలా నాయకత్వం వహించారు.

## లేఖిపాళి

### విజయదశమి నిర్ణయం

ఆర్యా!

గత సంవత్సరమునకు పలికే ఈ సంవత్సరమును విజయదశమినిగురించి కొంత సంశయము కలుగుచున్నది. శ్రీయుత వెంకట రాజేశ్వర జ్యోషి గారి పంచాంగము ననుసరించి కల్గిన సంశయములను నివేదించుచున్నాను గాన విద్వన్మహాశయులు స్పష్టపరతురని కోరిక.

ఈసంవత్సరము ఆశ్వయుజ శుక్ల నవమి శనివారము 21-19 ఉత్తరాషాఢ 1.21 ఘడియలు, పరదినమగు దశమి శుక్రవారము 24 4 శ్రవణము 7-47 అని వ్రాసినారు. ఈఉభయదినములయందును అపరాహ్ణ వ్యాప్తి కలిగినది. కనుక శమీపూజ విజయ యాత్ర శనివారమా? లేక ఆదివారమా? ఈ విషయములో నిర్ణయ సింధు ధర్మ శాస్త్రము రెండవ పరిచ్ఛేదములో.

శ్లో॥ దశమ్యాంతు సదైవస్యాత్, పూజనీయా పరాజితా। బాహ్యాం దిశమాశ్రిత్య, అపరాహ్ణే ప్రయత్నతః॥ అని అపరాహ్ణ వ్యాప్తిని సూచించుచున్నది. మరియు

యావత్పూర్ణా నవమీ యాత్రా, తస్యాం పూజ్యా పరాజితా। క్షేపార్థం విజయార్థంచ పూర్వోక్త విధినా నరైః। నవమీ శేషయాత్రాయాం పూజనీయా పరాజితా। దచాతి విజయాదేవీ, పూజితా జయవర్ధనీ॥ అని యున్నందున, నవమీయుక్త దశమియే విజయదశమిగాయోగ్యమనియు పరదినమున విశాఖానక్షత్రయుక్తమైనందున, అశ్వినీ శుక్లపక్షే, దశమ్యాం పూజయేన్నరః॥ విశాఖదశ్యాంనకు త్రిత, పూజితాం చాతరాజితాం మరియు। ఉదయేదశమీకించిత్సంపూర్ణా సాదశీయయిది, శ్రవణర్క్షయుక్తా చాతాలే, పాతిథిర్విజయాభిధా। అని యున్నందున, పరదినమును ఆదివారమునకు విజయ కాలమునకు విశాఖ దశి సంబంధము కలిగియున్నను "శ్రవణర్క్షయుతా చాతాలే" అను ప్రమాణ రీత్యా ఆదినము ఉదయం 7-47 ఘడియలే యున్నందున ఉదయనే, పూర్వ యామమునే పరిపూర్ణ వ్యాప్తి కలిగినది. కాన ఆదివారము నకు వైముఖ్యము కలుగుచున్నది. మరియు.

తత్ర దినద్వయేఽపరాహ్ణ వ్యాపిత్వే పూర్వా, తత్రాపిపరదినే శ్రవణ నక్షత్రవ్యాప్తి పరైవలభనుట చేతను సంశయము అధికమగుచున్నది. పరదినము విశాఖ దశి యుక్త దశమి యుండినను విజయ కాలమగు సాయంత్రమున శ్రవణము లేక పోవుట చేతను విజయ యాత్రి శమీ పూజ పూర్వదినమున శనివారము జరుపుట యుక్తమని నాకు తోచును. శనివారము అపరాహ్ణమునుండి దశమియు ఉదయాదినుండి శ్రవణమును కలిగియున్నది. కావున, విద్వన్మహాశయులు ఈవిషయమును నవియర్థ రూపముగా పరికించి విజయ దశమి తిథి నిర్ణయమును చేసి పైసూత్రములగు "నవమీ శేష యాత్రాయాం" విశాఖదశ్యాంనకు త్రిత, శ్రవణర్క్షం యదాకాలే "దినద్వయే అపరాహ్ణ వ్యాపిత్వే" అను సూత్రముల ననుసరించి విజయ దశమి జరుపవలయునా? లేక పంచాంగమున సూచించిన ప్రకారము ఆదివారము జరుపవలయునా? విజ్ఞులు మున్నుండుగా వెల్లడింతురని కోరిక.

ఇట్లు

కాశీరామ శర్మ వైద్య

స్టేషన్ జడిచర్ల జారెవల్లి.

10-10-1956

---

### సంస్కృతము-విద్యాశాఖ

ఆర్యా!

పూర్వము సంస్కృత భాషా ప్రాముఖ్యము విస్మృతమైనది కాని ప్రజా మంత్రి వర్గము ఈ విషయమై అభిమానము చూపుట ముదావహము-కేవలము మంత్రులు భాషయందలి గొప్పతనమును ప్రచారము చేయుటయే భాషా ప్రచారమునకు ముఖ్యముగాదు. విద్యా శాఖలో గల సంస్కృత పండితులను గౌరవించుట ముఖ్యము:-

నేను విద్యా శాఖలో అనేక మంది సంస్కృత పండితులు పనిచేయుచున్నారు. కాని ఎవ్వరికి ఈనాటి వరకు ఇవ్వవలసిన గ్రేడు ఇవ్వకపోవటము శోచనీయము. కావున సంస్కృత భాషాభిమానులైన మన మంత్రి వర్గము ఈ విషయమున శ్రద్ధ వహించి సంస్కృత పండితులను తగు రీతిని గౌరవించి, సంస్కృత భాషాభిమానులమైన మాకు వారిసహాయము కలుగునట్లు చేయగలరని ఆశించుచున్నాము.

ఇట్లు

రాజారావు

సంస్కృత ప్రచారకుడు గిర్నాడీ పేట

## కంట్రాక్టర్ల ఇబ్బందులు

ఆర్యా!

ఇక్కడి మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించిన గుత్తేదార్ల సంఘం పక్షాన యీ క్రింద వివరించబడిన ప్రతినిధులు యీ విధంగా అధికారులకు తమ కష్టనష్టాలను తెలియచేసుకుంటున్నారు.

గత ఆరుమాసాల నుండి అధికార్లతో మాకు ఇవ్వగల టెండరు రేట్లు హెచ్చించవలయునని అభ్యర్థించుచుంటున్నాము. మేము మా గోడవ అడవిశాదగా పరిణమిస్తుంది. అధికారులు ఇచ్చు టెండర్లు మాకు అసలు కనీస ఖర్చులకుసూడ సరిపోవుటలేదు తత్కారణం వల్ల అట్టి కంట్రాక్టులు పుచ్చుకోవడం వల్ల లాభంలేదని మా సోదర కంట్రాక్టర్లకు విన్నవించు కున్నాము. గత కొన్ని మాసములనుండి అధికార్లు మా విన్నపములను పెడచెవిని పెట్టడమే కాక తమకు సన్నిహితులయిన వారికే అధికరేట్లపై చట్ట విరుద్ధంగా టెండర్లను అప్పగించడం జరుగుచున్నది. కావున రాష్ట్ర పబ్లిక్ వర్క్స్ అధికారులు యీ విషయంలో శ్రద్ధ వహించి మా విన్నపములను ఆలకించగలరని ఆశిస్తున్నాము.

ఇట్లు

ఎస్. యస్. రెడ్డి, గోవింద స్వామి, బాలయ్య, సత్యనారాయణరెడ్డి

9-10-1956 హైదరాబాదు

---

## ఆర్మూర్ తాలూకాలో పరిసేద్యం

చెరకు ఫ్యాక్టరీ స్థాపన మూలంగా తగ్గించబడరాదని అభ్యర్థన

హైదరాబాద్, అక్టో 10

నిజామాబాద్ జిల్లా కారకసేవక సమాజ కన్వీనర్ చాటపల్లి హనుమంతరెడ్డి రాష్ట్ర రెవెన్యూబోర్డు కార్యదర్శికి రాసిన లేఖలో ఆర్మూర్ తాలూకాలో అభివృద్ధిపరచబడిన ప్రాంతమునకు నష్టం కలుగకుండా చూడబడగలదని మీ ఇవ్వబడినటుల తెలుస్తున్నది.

నిజామాబాద్ జిల్లాలో క్రొత్తగా సుగర్ ఫ్యాక్టరీ స్థాపనకు ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ ఫ్యాక్టరీకి చెరకు నష్టయిత్రి క్రొత్తగా చెరకుపండించటమే అరుగగలదు. ఆ మిషలో నిజాం సాగర్ కాలువ ద్వారా పరిసేద్యం జరిగే ఆర్మూర్ తాలూకాను నీటి సరఫరా ఆపివేయకుండా చూడవలెనని కోరబడింది.

ఆర్మూర్ తాలూకాలో 20 వేల ఎకరాలు పరిసేద్యం క్రింద గలదు. కందచార ఫ్యాక్టరీ యేర్పరచబడిన దానికై ఈ భూమిలో పరిసేద్యము మానివేసి చెరకు సేద్యము ప్రారంభింపబడగలదే కానీ అనుమానము ప్రజలలో వ్యాపించింది.

---

### జనరల్ ఎన్నికలకు సోషలిస్టుపార్టీ అభ్యర్థులు

హైదరాబాద్, అక్టో 10

ఆంధ్ర సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ గోపాల్‌రావు ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ 25 స్థానాలకు సోషలిస్టు పార్టీ వచ్చేఎన్నికలలో తనఅభ్యర్థులను నిలుపగలదని, తెలంగాణానుండి పార్లమెంటరీ స్థానాలకు ముగ్గురు ఆంధ్రనుండి ముగ్గురు నిలబెట్టబడగలరని నేడు వెల్లడిచేశారు.

నభ్యులను చేర్పించుటకు క్లియరెన్సు సర్టిఫికెట్లనిచ్చుటకు ఈనెల 31 వరకు గడువు యివ్వబడినదని వీరు అన్నారు.

## వాణిజ్య వార్తలు

### గుబ్బాబుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

పెరిఫోన్ నం. 4941

(కల్దారు రేట్లు)

హైదరాబాద్, 10-10-1956

120 రేట్ల పల్లా ఒక్కంటికి

| | | |
|---|---|---|
| దొడ్డు బియ్యం | 52-0-0 | 59-0-0 |
| సంబర్లు | 52-8-0 | 54-0-0 |
| సాంబర్లు | 60-0-0 | 62-0-0 |
| మూకలు | 38-0-0 | 44-0-0 |
| వరంగల్ సాంబ | 62-8-0 | 64-0-0 |
| కందులు పెద్దవి | 44-8-0 | 48-0-0 |
| కందులు చిన్నవి | 41-0-0 | 43-0-0 |
| మినుములు | 48-0-0 | 49-8-0 |
| సెనగలు | 40-0-0 | 43-3-0 |
| పెల్లం | 40-0-0 | 50-0-0 |
| పల్లీకాయలు | 49-0-0 | 53-0-0 |
| పచ్చికాయలు | 44-0-0 | 47-0-0 |
| మిరపకాయలు | 160-0-0 | 210-0-0 |
| కొత్తిమిర్చి | 150-0-0 | 170-0-0 |
| పసుపు | 55-0-0 | 60-0-0 |
| పెనుక్కు | 46-0-0 | 48-0-0 |
| పల్లిగడ్డ కొత్తది | 14-0-0 | 15-0-0 |
| పల్లిగడ్డ పాతది | 17-0-0 | 19-0-0 |
| చింతపండు కొత్తది | 50-0-0 | 51-0-0 |
| వెల్లుల్లి | 68-0-0 | 120-0-0 |
| ఇలాకీపలుకుచి॥ (నం॥ 1.8) | | 55-0-0 |
| గోధుమపిండి (నం॥ 1.8) | | 90-0-0 |
| ఆముదాలు | | 55-4-0 |
| పెద్దకంకిపప్పు | 60-0-0 | 61-0-0 |
| చిన్నకంకిపప్పు | 55-0-0 | 56-0-0 |
| శనగపప్పు | 52-0-0 | 53-0-0 |
| పెసరపప్పు | 65-0-0 | 67-0-0 |
| మినుపపప్పు | | 73-0-0 |
| లంకపిండి | | 46-0-0 |
| శనియాలు | 75-0-0 | 83-0-0 |
| పులువలు | | 26-0-0 |

12 రేట్ల పల్లా

| | | |
|---|---|---|
| అల్లం | 4-8-0 | 4-0-0 |
| యల్లిగడ్డ | 7-8-0 | 9-0-0 |
| పల్కూనూనె | | 16-4-0 |

---

### సెంట్రల్ రైల్వే వేలం ప్రకటన

1890 నం॥ ఇండియన్ రైల్వేల అక్టుయొక్క 9 సెక్షనులు 55,56 నిబంధనల ప్రకారము ఎవ్వరికి సంబంధించని పాతకాలపు సామానులు, పార్శిళ్ళు మరియు పొగాకు, ఇత్తడి, ఇనుము ఇంకా ఇతర మినలేనియస్ వస్తువులు హైదరాబాదు రైల్వే స్టేషన్ గడ్డుషెడ్ వద్ద ఆదివారము 28-10-1956 తేది ఉ॥ 10-0 గంటలకు బహిరంగ వేలము వేయబడును.

డబ్బు చెల్లించు పద్ధతులు:- బి. జి. సామానులో వేలంప్రదేశమున చెల్లించవలెను. సరియయిన మొత్తము నే చెల్లించవలెను. ఎక్కువ విలువగల నోట్లు అంగీకరింపబడవు.

రైల్వే అధికారులు వేలమునకు సంబంధించిన వస్తువులు సాధ్యత & మొత్తములోను సరియయినవని వర్ణించుటకు బాధ్యత వహించరు. మరియు వేలములో ఉంచబడిన వస్తువులను నిలిపివేయుటకు హక్కు గలిగియున్నారు.

ఈ సందర్భమున పూర్తి వివరములు హైదరాబాదు చీఫ్ గుడ్స్ క్లర్క్ నుండిగాని లేక క్లెయిమ్స్ సూపరింటెండెంట్ సెంట్రల్ రైల్వే సికింద్రాబాదు నుండి గాని పొందవచ్చును.

వస్తువులు తనిఖీకొఱకు 1956 అక్టోబర్ 27 వ తేది ఉ॥ 11-0 గం॥ నుండి సా॥ 4-0 గం॥ వరకు ఉంచబడును.

వి. గణేశ్‌రావు

క్లెయిమ్స్ సూపరింటెండెంట్,

సికింద్రాబాదు-ద.

తే॥ 5-10.1956


నేడే సా॥ 3-30 గం॥ నుండి విడుదల.

ఏ. వి. యమ్.

వారి

AVM PRODUCTIONS

"చోరీ - చోరీ"

తారగణం. నర్గిస్, రాజ్‌కపూర్, భగవాన్, గోప్, జానివాకర్, ప్రాణ్, రాజ్‌మెహర, ఇందిరాబన్సాల్.

ప్రభాత్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్:

తిరందాజ్ క్రిష్ణా సాధియా

గుల్బర్గా. నాందేడ్. ఔరంగాబాద్.

---

6 వ సంయుక్త వారము

నేషనల్ ప్రొడక్షన్స్

"రక్త - కన్నీరు"

చిత్రా సికింద్రాబాద్. సాగర్ హైద్రాబాద్.

రహత్ ముషీరాబాద్. హనుమాన్ రాయ్‌చూర్.

---

నేడే సా॥ 6-15 గం॥ గొప్ప విడుదల

ఏ. వి. యమ్. వారి

"భాయి - భాయి"

తా॥ అశోక్‌కుమార్- కిషోర్‌కుమార్- నిమ్మి- శ్యామ, శ్యామ- నిరూపరాయ్.

బి యా ... హైద్రాబాదు.

యాకుత్ మహల్ ... హైద్రాబాదు.

రేపటి నుండి అశోక్ ... నిజామాబాదు.

చంద్రకాంత లాయ్‌చూర్. ... గుల్బార్ బీదర్.

(Trupix) కర్ణాటక ఫిల్మ్స్ రిలీజ్.

---

నేటి రాత్రి నేటి రాత్రి

ప్రఖ్యాత నటవర్గములో మొదటి పర్యాయముగా తెరపైకి లేబడిన చిత్రము.

రోజు ప్రతి ఆట ఎక్కువ జనసమూహములో నడచుచున్నది.

రాజ్ కపూర్ వారి

"జాగ్‌తే రహో"

నటీనటులు:- రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, సుమిత్రాదేవి, పహారిసన్యాల్, నెమో, మోతిలాల్, స్మృతిబిశ్వాస్. సులోచన ఛటర్జీ.

రచన డైరెక్షన్:- సోంభూమిత్ర అండ్ అమిల్ మైత్రా.

సంగీతము:- సలిల్ చౌదరి.

దిల్ షాద్

హైద్రాబాద్.

ప్యారడైజ్

సికింద్రాబాద్.

శుక్ర, శని, ఆదివారములలో మ్యాటినీలు సా॥ 3-30 గం॥

నేటి నుండి మేజస్టిక్ కాల్సా.

(Cima.) నవయుగ రిలీజ్.

---

రేపు సా॥ 3-30 గం॥ నుండి శోభాయమానమగు ప్రారంభము.

వినోదము, సంగీతము, నృత్యభరితమగు సంసారిక చిత్రము బలవత్తరమైన కథ.

ఆనందా వారి కానుక.

మేలుకొలుపు

(తెలుగు)

తారాగణం: జమున, జి. వరలక్ష్మి, శ్రీరాం, సి. యస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, నరసింహారావు.

దర్శకత్వం: కె. యస్. ప్రకాశ్‌రావు.

ఒకే పర్యాయము:

సాగర్ హైద్రాబాద్. ప్యారమౌంట్ సికింద్రాబాద్. చౌదరి వరంగల్.

(Trupix) ఫ్రియా విడుదల.


Edited, Printed Published by N. Narotham Reddy M. A. at the Golkonda Publications Ltd, Hyderabad